




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదివారం 11-5-2025 పేజీలు: 13

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం


## విశాఖ ప్రజలకు తీపి కబురు

### కొత్తగా రెండు విమాన సర్వీసులు



**విశాఖపట్నం, మే 10, మేజర్‌న్యూస్ :** విశాఖ నుంచి రెండు కొత్త విమాన సర్వీసులు ప్రారంభం కానున్నాయి. ఈ విషయాన్ని కేంద్ర పౌర విమాన మంత్రిత్వ శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తాజాగా ప్రకటించారు. విశాఖ నుంచి అబుదాబికి, భువనేశ్వర్‌లకు కొత్తగా రెండు విమాన సర్వీసులు ప్రారంభంకానున్నట్లు ఆయన వెల్లడిరచారు. ఈ మేరకు విశాఖ ఎంపీ శ్రీభరత్ శనివారం హర్షం వ్యక్తం చేసారు. విశాఖకి అంతర్జాతీయ నగరాలకు మధ్య ఉన్నా విమాన కనెక్టివిటీని పెంచడానికి ఈ కొత్త విమానాల సర్వీసులు ప్రజలకి ఎంతగానో ఉపయోగపడడానికి దోహదపడతాయని చెప్పారు. విశాఖపట్నం-అబుదాబి మధ్య విమాన సర్వీసులు వచ్చే జూన్ నెల 13వ తారీకు నుంచి ప్రారంభమవుతాయని చెప్పారు. ఈ విమానాలు వారానికి నాలుగు రోజులు నడుస్తాయని, దీని ద్వారా యూఏఈ మరియు ఇతర దేశాల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రవాణా సౌకర్యం మరింత సులభతరం కానుందని కేంద్ర పౌర విమాన మంత్రిత్వ శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రకటించినట్టు వెల్లడిరచారు. విశాఖ నుంచి అబుధాబికి ఇటీవల కాలంలో ప్రయాణీకుల సంఖ్య బాగా పెరిగింది. ఏపీలోని అన్ని ప్రాంతాల నుంచీ అక్కడికి ఉద్యోగ, ఉపాధి అవసరాల నిమిత్తం వెళ్తుంటారు. దీంతో ఆ దేశానికి ఎప్పటి నుంచో డిమాండ్ ఉంది. కానీ విమానయాన శాఖ మాత్రం ఈ ప్రతిపాదనను పట్టించుకోలేదు. ఎట్టకేలకు రామ్మోహన్ నాయుడు విమాన సర్వీసును ప్రకటించే సరికి ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి జిల్లాల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

## మాస్టర్ ప్లాన్ రోడ్లకు మహర్దశ



- 7 రహదారుల అభివృద్ధికి టెండర్లు
- రూ.154.60 కోట్లు మంజూరు చేసిన ఎంఏయూడీ
- వచ్చే ఏడాది జూన్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యం

(మేజర్ న్యూస్, సిటీ ప్రతినిధి)

విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలో మాస్టర్‌ప్లాన్ రోడ్లకు మహర్దశ పట్టింది. భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ కనెక్టివిటీ రోడ్ల అభివృద్ధికి వీఎంఆర్‌డీఏ ఇప్పటికే టెండర్లను ఆహ్వానించింది. తాజాగా మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ 26.72 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణాలకు రూ.154.60 కోట్లు మంజూరు చేసింది. దీంతో టెండర్లు ఖరారైన వెంటనే రహదారుల నిర్మాణ పనులు చేపట్టేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. భోగాపురం విమానాశ్రయం పనులు తుది దశకు చేరేలోగా ఈ రోడ్లను అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వీఎంఆర్‌డీఏ అధికారులను ఆదేశించారు.

### ఏడు రోడ్లను ఒకే ప్యాకేజీలో..

ఏడు రోడ్లను ఒకే ప్యాకేజీ కింద ఇంజనీరింగ్ ప్రొక్యూర్‌మెంట్ అండ్ కన్‌స్ట్రక్షన్(ఈపీసీ) విధానంలో చేపట్టనున్నారు. ఈ మేరకు మున్సిపల్, పట్టణాభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్ ఇటీవలే ఉత్తర్వులు జారీ చేశారు. విశాఖ నుంచి భోగాపురం విమానాశ్రయానికి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు జాతీయ రహదారికి అనుసంధానంగా 15 ప్రత్యామ్నాయ రోడ్లను అభివృద్ధి చేయనున్నారు.



ఇందులో తొలి దశలో ఏడు రహదారులను అందుబాటులోకి తీసుకురానున్నారు. వీటిలో వీఎంఆర్‌డీఏతో పటు కొన్ని ఆర్ అండ్ బీ, జీవీఎంసీ కూడా ఈ నిర్మాణ పనులను చేపట్టనున్నాయి.

### రూ.154.60 కోట్లు విడుదల

వీఎంఆర్‌డీఏ మాస్టర్‌ప్లాన్ రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం రూ.154.60 కోట్లు విడుదల చేసింది. ఈ నిధులతో కొన్ని రహదారులను కొత్తగా అభివృద్ధి చేస్తుండగా.. మరికొన్నింటిని విస్తరించనున్నారు. విజయనగరం చిప్పాడ డివిజన్ రోడ్డు సర్వే నం.48 నుంచి విశాఖపట్నం చిప్పాడ డివిజన్ రోడ్డు సర్వే నెం.140 వరకు, పోలిపల్లి సర్వే నంబర్ 304 వరకు 24 మీటర్ల వెడల్పుతో 6.32 కి.మీ రోడ్డును రూ.37.92 కోట్ల అంచనాతో నిర్మించనున్నారు. అదే విధంగా నేరెళ్లవలస సర్వే 8 నుంచి కొత్తవలస దొరతోట మీదుగా తాళ్లవలస సర్వే నంబర్ 161 వరకు 4 కి.మీ రోడ్డును రూ.24 కోట్లతోను, బోయళ్లపాలెం జంక్షన్ వద్ద పరదేశీపాలెం సర్వే నంబర్ 11 నుంచి మంగమ్మారిపేట జంక్షన్ కాపులుప్పాడ సర్వే నంబర్ 302 వరకు 3.10 కి.మీ రోడ్డును రూ.7.46 కోట్లతోను అభివృద్ధి చేయనున్నారు. గంభీరం సర్వే నంబర్ 125 నుంచి ఎన్‌హెచ్-16 గంభీరం సర్వే నంబర్ 63 వరకు 2.20 కి.మీ (తరువాయి 2వ పేజీలో)

## 'డిప్యూటీ మేయర్' కోసం డిష్యూం.. డిష్యూం



- రేసులో టీడీపీ.. జనసేన... సోదిలో బీజేపీ
- డిప్యూటీ మేయర్ ఎన్నికే జరగదంటున్న విశ్లేషకులు

(మేజర్ న్యూస్, సిటీ ప్రతినిధి)

గ్రేటర్ విశాఖ నగరపాలక సంస్థ మేయర్ పదవిని చేజిక్కిం చుకున్న తెలుగుదేశం పార్టీ డిప్యూటీ మేయర్ పదవిని కూడా దక్కించుకోవాలని ఆలోచనలో ఉంది. సంఖ్యా పరంగా తెలుగుదేశం పార్టీకి బలం ఉన్నప్పటికీ కూటమి ధర్మాన్ని పాటించి తమలో ఒకరికి ఆ పదవి ఇవ్వాలని టిడిపితో సహా జనసేన, బిజెపి పట్టు పడుతున్నాయి. డిప్యూటీ మేయర్ జియ్యని శ్రీధర్ ను అవిశ్వాస తీర్మానం ద్వారా తొలగించిన సంగతి తెలిసిందే. ఆ పదవిని భర్తీ చేయడానికి నోటిఫికేషన్ ఇప్పటికే విడుదల చేయాల్సి ఉంది. నోటిఫికేషన్కు ముందే ఈ కూటమి పార్టీల్లో డిప్యూటీ మేయర్ పదవి ఎవరికి ఇవ్వాలన్న అంశంపై టిడిపి, జనసేన, బిజెపి పార్టీలు ఒక నిర్ణయానికి రాలేకపోతున్నాయి. ఆశావహులు పెరిగిపోవడంతో ఎవరిని ఆ పదవిలో ప్రతిష్టించాలన్న మీమాంస కూటమి పార్టీల్లో కొనసాగు తోంది. జీవీఎంసీలో మొత్తం 97 మంది కార్పొరేటర్లు ఉన్నారు. వీరిలో తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్లు 57 మంది, జనసేన కార్పొరేటర్ 14 మంది, బిజెపికి ఇద్దరు, వైసీపీకి 24 మంది కార్పొరేటర్లు ఉన్నారు. మేయర్ గా పీల శ్రీనివాసరావు, డిప్యూటీ మేరుగా కట్టమూరి సతీష్ వ్యవహరిస్తున్నారు. ఇదిలా ఉండగా డిప్యూటీ మేయర్ పదవి కోసం టిడిపి పట్టు బిగించింది. ఇదే సమయంలో జనసేన పార్టీ కూడా ఈ పదవి కోసం సర్వశక్తులు ఒడ్డుతోంది. కూటమి ధర్మాన్ని పాటించి తమ పార్టీకి ఆ పదవి దక్కేల చూడాలని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ అధిష్టానానికి ఇటీవల లేఖ రాశారు. పార్టీ క్యాడర్ అభిప్రాయాలను వాటిని బలోపేతం చేయడానికి ఈ పదవి ఉపయోగపడుతుందని ఆయన సూచించారు. ఇదిలా ఉండగా బిజెపికి ఉన్న ఇద్దరు కార్పొరేటర్లలో ఒకరికి 'డిప్యూటీ' పదవి ఇవ్వాలని ఆ పార్టీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో డిప్యూటీ మేయర్ కోసం అభ్యర్థుల ఎంపిక ఈ మూడు పార్టీలకు శిరోబారంగా మారాయి. డిప్యూటీ మేయర్ పదవి కోసం జరుగుతున్న (తరువాయి 2వ పేజీలో)

### రాత్రి పారిశుద్ధ్య పనులను

# పరిశీలించిన మేయర్ పీలా



**విశాఖపట్నం, మే 10 , మేజర్ న్యూస్:** విశాఖ నగర పర్యావరణ పరిరక్షణ, సుందరికరణ దిశగా మహా విశాఖ నగరాన్ని నిత్యం పరిశుభ్రపరచడంలో రాత్రి పారిశుధ్య కార్మికుల విధుల పనితీరును మెరుగుపరచడంలో జీవీఎంసీ ప్రజారోగ్య అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి ఆయన నగరంలో ఆర్కే బీచ్, జగదాంబ జంక్షన్ పరిసరాల్లో విధులు నిర్వహిస్తున్న రాత్రి పారిశుధ్య పనుల పనితీరును పరిశీలించారు. ఈ పరిశీలనలో మేయర్ ముందుగా ఆర్కే బీచ్ వద్ద ఉన్న పారిశుధ్య కార్మికుల హాజరు పట్టి ను తనిఖీ చేసి రోజు పారిశుద్ధ్య కార్మికులు ఎంతమంది ఎన్ని గంటలకు హాజరై రోడ్డును, బీచ్ పరిసరాలు పరిశుభ్రం చేస్తున్నారని, కొంతమంది సెలవులలో ఎందుకు వెళ్తున్నారని రాత్రి ప్యాకేజీ నిర్వహిస్తున్న కాంట్రాక్టర్ ను ఆరా తీశారు. పారిశుధ్య కార్మికులతో మాట్లాడుతూ వారికి సరఫరా చేసిన ఊడ్చే చీపురులను తనిఖీ చేసి నాణ్యత బాగు లేదని, వాటిని మార్చాలని, అలాగే ఇంకా ఎంత స్టాక్ చీపుర్లు ఉన్నాయో నివేదిక సమర్పించాలని, పారిశుద్ధ్య కార్మికులకు అవసరమగు పనిముట్లు, డస్ట్ బిన్లు, తోపుడుబండ్లు సమకూర్చాలని సహాయ వైద్యాధికారి డాక్టర్ కృష్ణంరాజును ఆదేశించారు. అనంతరం బీచ్ లో ఎక్కువగా వ్యర్థాలను గమనించిన మేయర్ దుకాణాల వద్దకు వెళ్లి డస్ట్ బిన్లలో పర్యాటకులు, సందర్శకులు వినియోగించిన వ్యర్థాలను వేసేటట్లు అవగాహన పరచాలని, ప్రతి దుకాణం దగ్గర డస్ట్ బిన్ తప్పకుండా ఉండాలని దుఖాణదారులకు అవగాహన కల్పించాలని, అలా సహకరించని వారి షాపులను తొలగించాలని, బీచ్ సుందరీకరణ దృష్ట్యా వ్యర్థాలతో నిండి బీచ్ కాలుష్యానికి గురి కాకుండా సందర్శకులకు, వ్యాపారస్తులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని, అలాగే బీచ్ లో ఉన్న టాయిలెట్లను నిత్యం పరిశుభ్రపరిచేటట్లు చర్యలు చేపట్టాలని, టాయిలెట్ల నందు కూడా స్నానపు గదులు ఉండేలా సందర్శకులకు, విహార యాత్రికులకు సౌకర్యాలను కల్పించాలని సహాయ వైద్యాధికారి కి మేయర్ ఆదేశించారు. అనంతరం జగదాంబ జంక్షన్ వద్ద రాత్రి పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్న కార్మికులతో మాట్లాడుతూ గ్లౌజులు, చీపుర్లు, తోపుడు బండ్లు సరఫరాపై మేయర్ ఆరా తీశారు. అక్కడే వ్యర్థాలను సేకరిస్తున్న వాహనాన్ని పరిశీలించి రోజు రాత్రిపూట మూడు ట్రిప్పులు వ్యర్థాలను తరలించేలా చర్యలు చేపట్టాలన్నారు. కొన్ని షాపులు వద్ద అధికంగా వ్యర్థాలు రోడ్లపై వేస్తున్నారని పారిశుధ్య కార్మికులు మేయర్ కు తెలిపారు. అటువంటి దుకాణాలు, షో రూమ్స్ వద్ద ప్రత్యేకంగా డస్ట్ బిన్నులు వారే ఏర్పాటు చేసుకొని జీవీఎంసీ వాహనాలకు రోజూ అందించేలా వారికి నోటీసులు జారీ చేయాలని, అలాగే నగర సుందరీకరణ దృష్ట్యా రాత్రి పారిశుద్ధ్య పనులలో ఎటువంటి అలసత్వం, లోపాలు లేకుండా నిత్యం విధులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని సహాయ వైద్యాధికారి డాక్టర్ సునీల్ కుమార్ ను మేయర్ ఆదేశించారు.

## వీఎంఆర్డీఏ ఆధర్యంలో 15 నుండి వేసవి శిబిరం

**విశాఖపట్నం, మే 10 , మేజర్ న్యూస్:** సిరిపురం వీఎంఆర్డీఏ బాలల ప్రాంగణంలో 10 నుండి 15 సంవత్సరాల వయసు గల విద్యార్థిని, విద్యార్థులకు వీఎంఆర్డీఏ ఈనెల 15 నుండి జూన్ 10 వరకు వేసవి శిబిరం నిర్వహిస్తున్నట్లు వీఎంఆర్డీఏ ఛైర్మన్, ప్రణవ్ గోపాల్, కమీషనర్ విశ్వనాథన్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో చిత్రలేఖనం, హ్యాండ్ రైటింగ్, జానపద నృత్యం, శాస్త్రీయ నృత్యం, మేజిక్, బ్రేక్ డాన్స్, కరాటే మరియు కిక్ బాక్సింగ్ మొదలగు అంశాలలో నిష్ణాతులైన శిక్షకులచే ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి 11.00 గంటల వరకు నిర్వహించబడునని, అసక్తి గలవారు 7989785145 నంబర్ కు సంప్రదించాలన్నారు. ఈ వేసవి శిబిరానికి ప్రవేశరుసుము రూ 500/- అని తెలిపారు.

### రాష్ట్ర ప్రజల ప్రయోజనాలే

# కూటమి లక్ష్యం: పల్లా



**పాత గాజువాక, మే 10 , మేజర్ న్యూస్:** జగన్మోహన్ రెడ్డి చేతిలో దగా పడిన నవ్యాంధ్రప్రదేశ్ ను స్వర్ణాంధ్రప్రదేశ్ వైపు తీసుకువెళ్లడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. శనివారం గాజువాక పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎంపికైన 66 వ వార్డు కమిటీని అభినందిస్తూ ఎమ్మెల్యే మాట్లాడారు .గాజువాక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఐదు సంవత్సరాలలో రాష్ట్రంలోనే గాజువాక నియోజకవర్గం మోడల్ నియోజకవర్గం అభివృద్ధి చేస్తానని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రధానమంత్రి మోడీ సహకారంతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో రాష్ట్రంలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని మే నెలలో తల్లికి వందనం కార్యక్రమం ద్వారా చదువుకుంటున్న ప్రతి విద్యార్థి కుటుంబాన్ని ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ పరిశీలకుడు ఎం వి ఆర్ చౌదరి మాట్లాడుతూ గాజువాక నియోజకవర్గంలో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయటమే లక్ష్యంగా పారదర్శకంగా వార్డ్ ఎన్నికలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్చార్జ్ ఎండి రఫీ సీనియర్ టిడిపి నాయకులు చెరుకూరు నాగేశ్వరరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ స్వర్ణ పూడి రాంబాయి, టిఎన్ఎఫ్ఎస్ అధ్యక్షులు సాకే రతన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా 66వ అధ్యక్షుడిగా ఎన్నికైన గోమాడ వాసు, ప్రధాన కార్యదర్శి ఎండి మూర్తుజ, క్లస్టర్ ఇంచార్జిగా ఎన్నికైన సత్యనారాయణ మరియు వార్డ్ కమిటీని పల్లా శ్రీనివాసరావు అభినందించారు.

## యోగాతో మానసిక ఆరోగ్యం



**లక్కవరపుకోట, మే 10, మేజర్ న్యూస్ :**)యోగాతో మానసిక శారీరక ఆరోగ్యం లభిస్తుంది అని వేద పండితులు సుపద ఆశ్రమ నిర్వాహకులు అక్కా జోస్యుల శ్రీహరి శర్మ అన్నారు శనివారం ఎల్ కోట మండల కేంద్రం లోని శ్రీ సీతారాముల ఆలయ ప్రాంగనములో గడచిన 7 రోజులుగా సుపద ఆశ్రమం ఆధ్వర్యములో వేసవి జ్ఞాన విజ్ఞాన తరగతులు 1 నుంచి 10 వ తరగతి చదివే విద్యార్థులకోసం నిర్వహిస్తున్నారు ప్రతి రోజూ ఉదయం 5.30 నుంచి యోగాబ్యాసన తరగతుల అనంతరం తెలుగు భాషా జ్ఞానం అందించే తరగతులు నిర్వహిస్తున్నారు ఈ ఉచిత తరగతులు మే 25 వరకు ఉదయం 5.30 నుంచి 8.30 గంటల వరకు నిర్వహిస్తున్నారు శనివారం జరిగిన తరగతుల్లో శ్రీ హరి శర్మ పాల్గొని భారతీయ సంస్కృతి అలాగే యోగాసనాల పాముఖ్యత పై విద్యార్థులకు వివరించారు మహర్షులు మానవాళికి మేలు చేసే అనేక విషయాలు ప్రయోగాత్మకంగా నిరూపించి ఆ జ్ఞానాన్ని బావి తరాలకు అందెలా ప్రయత్నం చేసారు అని వీటిలో యోగా ప్రత్యేక మైనదిగా అయన పేర్కొన్నారు యోగాసనాలను అభ్యసించి వాటిని ఆచరించడం ద్వారా అనేక మానసిక రుగ్మతలనుంచి బయటపడి మానసిక శరీరక ఆరోగ్యాన్ని పుష్కలంగా పొందగలమని నేటి ఉరుకులు పరుగుల ఒత్తిడి తో కూడిన జీవితంలో యోగ వెలుగులు నింపుతుందన్నారు విద్యార్థి దశనుంచి ఈ యోగాను అభ్యసిస్తే భవిష్యత్తు మరింత శక్తివంతంగా మారడం ఖాయం అన్నారు ఈ కార్యక్రమములో విద్యార్థులు శ్రీ గురు బృందం సభ్యులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

## మహార్దశ

రోడ్డును రూ.11.97 కోట్లతో, పరదేశీపాలెం ఏహెచ్-26 సర్వే నంబర్ 1 నుంచి గంభీరం సర్వే నంబర్ 125 వరకు 1.40 కి.మీ రోడ్డును రూ.5.60 కోట్లతో నిర్మించనున్నారు. జీవీఎంసీకు సంబంధించి శివశక్తి నగర్ 18మీటర్ల వెడల్పు రోడ్డు నుంచి హరిత ప్రాజెక్టు ఉడా 30మీటర్ల వెడల్పు రోడ్డు వరకు 1.70 కి.మీ రోడ్డును రూ.7.63 కోట్లతో, ఆర్అండ్‌బీ రోడ్డుకు సంబంధించి బీఆర్‌టీఎస్ శొంఠ్యాం రోడ్డు జంక్షన్ వద్ద అడివివరం జంక్షన్ నుంచి గండిగుండం ఎన్‌హెచ్ జంక్షన్ వరకు 8 కి.మీ రోడ్డును రూ.60 కోట్లతోను మొత్తం 26.72 కి.మీ రోడ్లకు రూ.154.60 కోట్లు మంజూరు చేస్తూ మున్సిపల్‌శాఖ ఆదేశాలిచ్చింది.

### భోగాపురం పూర్తయ్యేలోగా

భోగాపురం విమానాశ్రయం పనులు పూర్తయ్యేలోగా ఈ రహదారులను అందుబాటులోకి తీసుకురావాలన్న లక్ష్యంతో ప్రణాళికలు సిద్ధం చేశారు. విశాఖ నుంచి ఎయిర్‌పోర్టుకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా రాకపోకలు సాగించేందుకు అనువుగా ప్రత్యామ్నాయ రహదారులను అభివృద్ధి చేస్తున్నాం. ఇందుకు సంబంధించి టెండర్ల ప్రక్రియను పూర్తి చేసి త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభిస్తాం. వచ్చే ఏడాది జూన్ నాటికి ఈ రోడ్లను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

**- కె.ఎస్.విశ్వనాథన్,** మెట్రోపాలిటన్ కమిషనర్

## డిష్యుం ...డిష్యుం

ఈ తంతు వలన పార్టీలో విభేదాలు తలెత్తుతాయన్న భావనతో ఈసారికి' డిప్యూటీ' ఎన్నిక నిర్వహించడానికి మూడు పార్టీలు అంత సుముఖంగా లేవని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఎన్నిక అనుమానమే అన్న భావన వ్యక్తం అవుతోంది. ఇది ఇలా ఉండగా డిప్యూటీ మేయర్ గా కట్టమూరు సతీష్ కొనసాగుతున్నారు. అతనిని ఆ పదవి నుంచి తొలగించి కూటమిలోని ఒకరిని అందులో ప్రతిష్టించాలని కూటమి పార్టీలు ఆలోచన చేస్తున్నాయి. అయితే సతీష్ పదవీకాలం ఆగస్టు చివరి వరకు ఉంది. ఒకవేళ ఎన్నిక జరిగితే గెలిచిన అభ్యర్థి ఆరు నెలలపాటు కచ్చితంగా ఆ పదవిలో కొనసాగవలసి ఉంటుంది. ఒకవేళ సెప్టెంబర్ లో ఎన్నికలు జరిగితే, ఆ పదవిలోకి వచ్చినవారు ఆరు నెలలపాటు కొనసాగడానికి కాల పరిమితి సరిపోదు. దీంతో ఈసారికి ఫిలా శ్రీనివాసు మేయర్గా, కట్టమూరి సతీష్ డిప్యూటీ మేయర్ గా కొనసాగే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

## ద్విచక్ర వాహనాల చోరీ నిందితులు అరెస్టు




**నెల్లిమర్ల, మే 10, మేజర్ న్యూస్:** ద్విచక్ర వాహనాలను చోరీకి పాల్ప డిన ఇద్దరు నిందితులను నెల్లిమర్ల పోలీసులు శని వారం అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 9 బైకులను స్వాధీనం చేసుకున్నారు. నెల్లిమర్ల పోలీస్ స్టేషన్లో విజయనగరం డి ఎస్పీ ఎం శ్రీనివాసరావు చోరీ వివరాలు వెల్లడించారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు నెల్లిమర్ల మండలం బురాడపేట జంక్షన్లో ఎస్సై గణేష్ తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీ నిర్వహించారు. అదే సమయంలో విజయనగరం వైపు నుంచి ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనంపై విచ్చేశారు. పోలీసులను చూసిన యువకులు వెనుదిరిగి, పారిపోవడానికి ప్రయత్నించారు. ఇరువురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారించారు. దీంతో తాము ద్విచక్ర వాహనాల దొంగతనం చేసినట్లు ఇరువురూ ఒప్పుకున్నారు. దొంగతనం చెందిన వాహనాలకు నంబర్లు మార్చి విక్రయిస్తామని పోలీసులకు తెలిపారు. విజయవాడలో రెండు, నెల్లిమర్లలో మూడు, ఇబ్రహీంపట్నంలో ఒకటి, గజపతినగరంలో ఒకటి దొంగిలించినట్లు చెప్పారు. నిందితుల వద్ద నుంచి మొత్తం 9 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పీ వెల్లడించారు. నిందితులు బెల్లాన చంద్రశేఖర్, దన్నాన సూరిబాబును అరెస్టు చేసి, కోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు. ఇద్దరిలో ఒకరిది చిన బురాడపేట గ్రామమని, మరొకరిది పెద బురాడపేట గ్రామమని పేర్కొన్నారు. దొంగలను పట్టుకున్న సిఐ రామకృష్ణను ఎస్సై గణేష్ ను, ఏఎస్సై రమణమూర్తిని, సిబ్బందిని డిఎస్పీ అభినందించారు.




## ఎస్సీ సంక్షేమ పథకాలు తక్షణమే పునరుద్ధరించాలి

- మండల కేంద్రంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి
- అంబేద్కర్ ఆశయ సాధన సంఘం డిమాండ్



**దేవరాపల్లి, మే 10, మేజర్‌న్యూస్:** ఎస్సీ సంక్షేమ పథకాలను పునరుద్ధరించి తక్షణమే అమలు చేయాలని మండల అంబేద్కర్ ఆశయ సాధన సంఘం డిమాండ్ చేసింది. మండల కేంద్రంలోని రైవాడ అతిథి గృహం వద్ద శనివారం మండల సంఘ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కాటపల్లి అప్పారావు మాట్లాడుతూ గత ప్రభుత్వం 28 రకాల ఎస్సీ సంక్షేమ పథకాలను కనుమరుగు చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వాటిని పునరుద్ధరించి అమలు చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఇచ్చిన హామీను కూటమి ప్రభుత్వం కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. వీటితో పాటు ఎస్సీ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అన్ని రకాల ఎస్సీ రుణాలు, కొనుగోలు పథకాన్ని అమలు చేయాలన్నారు. అర్హులైన ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు మంజూరు చేయాలని, దళిత కాలనీల అభివృద్ధి కోసం సబ్ ప్లాన్ నిధులు మంజూరు చేయాలని, అదేవిధంగా మండల కేంద్రంలో అంబేద్కర్ భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సంఘ సభ్యులు సబ్బవరపు దేముడు, తాడి అప్పారావు, తెరపల్లి శ్రీరామ్, తాడి ఎర్ని బాబు, సబ్బవరపు కొండలరావు, మల్లవరపు దేముడు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు మంచి మనసుతో నిత్యవసర సరుకులు పంపని చేసిన సర్పంచ్ పైడిరాజు



**అచ్చుతాపురం, మే 10, మేజర్ న్యూస్:**అచ్యుతాపురం మండలంలోని నునపర్తి పంచాయతీకి చెందిన వైస్ సర్పంచ్ యాండ్ర పైడిరాజు తన పుట్టినరోజును వినూత్నంగా, సేవా కార్యక్రమాలతో జరుపుకున్నారు. చోడపల్లి గ్రామంలోని బేడ, బుడగ జంగాల కాలనీలో నివాసముంటున్న నాలుగు పేద కుటుంబాలు ఇటీవల ఆరోగ్య సమస్యలతో పనిలోకి వెళ్లలేని పరిస్థితిలో జీవిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న పైడిరాజు, తాను "ఉన్నాను" అనే భావంతో ముందు కొచ్చి, ప్రతి కుటుంబానికి 25 కేజీల బియ్యం, నెలకు సరిపడిన నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఇంతటితో ఆగకుండా, చిత్తూరు జిల్లా నగరిలోని హోమ్ చిల్డ్రన్ అనాథ ఆశ్రమానికి ప్రతి నెల రూ.1000 చొప్పున సహాయాన్ని అందిస్తానని తెలిపారు. తన పుట్టినరోజును కుటుంబంతో కలిసి అనాథ ఆశ్రమాల్లో గడుపుతున్నానని పేర్కొన్నారు. "పుట్టినరోజున ఖర్చులు పెట్టడం కన్నా, అవసరమైన వారికి చేతనైనంత సహాయం చేయడమే నిజమైన ఆనందం," అని పైడిరాజు హృదయంగా చెప్పారు. అలాగే, తన పిల్లల పుట్టినరోజులను కూడా ఆశ్రమాల్లోనే జరిపే సాంప్రదాయం పాటిస్తున్నట్లు వివరించారు. సామాజిక స్పృహతో ముందుండే ప్రజాప్రతినిధిగా పైడిరాజుకు గ్రామస్థాయి ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు.

## చిన్నారి ముక్కు కొరికేసిన కుక్క

**దేవరాపల్లి, మే 10, మేజర్ న్యూస్:** కాశీపురం పంచాయతీ శివారు చంద్రయ్యపేట గ్రామానికి చెందిన కక్కల గగన సింధు(7)ఇంటి బయట ఆడుకుంటున్న సమయంలో అనూహ్యంగా వీధి కుక్క ముక్కుపై దాడి చేసి, ముక్క పట్టుకెళ్ళిపోయింది. వెంటనే అప్రమత్తమైన కుటుంబీకులు హుటాహుటిన కె.కోటపాడు సిహెచ్సికి తరలించగా,కేజీహెచ్ కు రిఫర్ చేశారు. సర్జరీ చేయాల్సి ఉంటుందని వైద్యులు వెల్లడించినట్లు కుటంబికులు తెలిపారు. గగన సింధు కాశీపురం లోటస్ స్కూల్లో రెండో తరగతి చదువుతోంది. తండ్రి శ్రీను లారీ డ్రైవర్ కాగా, తల్లి గణపతి గృహిణి. ఆపరేషన్ కు సుమారు రూ. 50 వేలకు పైగా ఖర్చు అవుతుందని వైద్యులుగా చెప్పినట్లు తల్లిదండ్రులు తెలిపారు.

## మే 20న ఉపాధి కూలీలు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి!
## - సీఐటీయూ



**అచ్చుతాపురం, మే 10, మేజర్‌న్యూస్:** ఉపాధి హామి చట్టం పరిరక్షణకు బడ్జెట్లో నిధులు పెంచాలని ,పెండింగ్ బకాయిలు చెల్లించాలని కనీస వేతనం 600 రూ ,,, 200 రోజులు పని కల్పించాలని డిమాండ్ చేస్తు ఉపాధి హామీ కూలిలు ఈనెల 20 న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ .రాము, కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే .రామ సదాశివరావు పిలుపునిచ్చారు శనివారం నరేంద్రపురం ,ఉప్పవరం గ్రామాల్లో పని ప్రదేశాల్లో సమావేశాలు ఎర్పాటు చేసి మాట్లాడారు,ఊర్లో పనిలేక కడుపు చేత పట్టు కొని వలసలు పోయే వ్యవసాయ కూలిలకు గ్రామీణ ఉపాధిహామీ చట్టమే దిక్కు.ఉపాధి పనులు ఉండ బట్టే డిగ్రీ చదువుకున్న పిల్లల నుండి వృద్ధుల వరకు ఈ పని కెళ్ళి బతుకుతున్నారని తెలిపారు. పరమాన్నం దొరకక పోయిన కనీసం ఆకలితో చావకుండా కల్లో, గంజోతాగి బతుకీడుస్తున్నారని తెలిపారు ఇలాంటి చట్టాన్ని కూడా పాలకవర్గాలు సక్రమంగా అమలు చేయకుండా మెల్లమెల్లగా రద్దు చేయాలని చూస్తున్నాయని తెలిపారు,గతంలో ఉపాధి హామీ పనికి వెళ్ళే వారికి మంచినీళ్ళు, పనిముట్లు, నీడకోసం టెంట్, ఎండాకాలంలో మజ్జిగ, ఒవర్సీస్ ప్యాకెట్లు ఇచ్చేవారు. నేలగట్టిగా ఉంటుంది కాబట్టి సమ్మర్ అలవెన్స్, 5 కి.మీ దాటితే రాను, పోను ఛార్జీలు, ప్రతి వారం పేస్లిప్ప్ ఇచ్చేవారని ఇప్పుడు ఇవన్నీ తీసేశారని తెలిపారు అడిగితే ప్రతిదానికి పై నుండి నిధులు రావడం లేదని అధికారులు చెబుతున్నారని అన్నారు ఉపాధి పనిలో కూలీలు ఎంత తవ్వితే అంత కూలి వస్తుంది తప్ప రోజు కూలి కాదని తెలిపారు,ఆన్లైన్ మస్టర్లు, ఇన్ని బాధలు పెట్టి పొమ్మన కుండా పొగపెట్టి కూలీలను నానా ఇబ్బందుల పెడుతున్నారని తెలిపారు. ప్రతివారం వేతనాలు ఇవ్వాల్సి ఉండగ 5 వారాలు గడిచినా కూలి ఇవ్వడం లేదని తెలిపారు, ఎవరిని ప్రశ్నించినా ఢిల్లీ నుండి డబ్బులు రాలేదంటు న్నారని ఆవేదన వ్యక్తంచేశారు లక్షల కోట్లు పెద్దలకు ఇస్తున్న ప్రభుత్వాలు పేదలు పనిచేసే ఉపాధి పనికి మాత్రం నిధులు ఇవ్వపోగ.ప్రతి ఏటా నిధులు తగ్గించడం వల్ల జాబ్ కార్డులు తగ్గి పోతున్నాయని తెలిపారు. శ్రామికులు చేసే పని తగ్గించి కాంట్రాక్టర్లు, రాజకీయ నాయకులు జేబులు నింపే పనులకు సిమెంట్ రోడ్లు, భవనాలకు డబ్బులు మళ్లించి కూలీలు కడుపులు కొడుతున్నారని అగ్రహం వ్యక్తం చేశారు,కూలీలు పోరాడితేనే ఉపాధిహామీ చట్టం వచ్చిందని తెలిపారు కాబట్టి దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత కూలిలపై ఉందన్నారు. ఈ చట్టానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 2 లక్షల కోట్లు కేటాయించాలని 200రోజులు పని ఇవ్వాలని, రోజుకూలి కనీసం రూ.600/- లు ఇవ్వాలని, సమ్మర్ అలవెన్స్, మంచినీళ్ళు, పనిముట్లు, టెంట్, పేస్లిప్పు, మేట్లకు రూ.5/-లు పారితోషికం ఇవ్వాలి. ప్రమాదంలో చనిపోయిన వారికి రూ.5 లక్షలు ఇవ్వాలి. క్షేత్రస్థాయి సిబ్బందిపై రాజకీయ వేధింపులు అరికట్టాలి. ఈ డిమాండ్ల పై దేశవ్యాప్తంగా ఈ నెల 20న ఉపాధిపని బందు చేసి ప్రభుత్వాలకు మన నిరసన తెలియజేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వెదురువాడ చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించిన డిపిఓ శిరీష రాణి




**అచ్చుతాపురం, మే 10, మేజర్‌న్యూస్:** వెదురువాడ పంచాయతీలో ఉన్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రాని గౌరవ డిపిఓ శిరీష రాణి సందర్శించారు.గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలంటే చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలని వినియోగించాలని,అలానే గ్రామంలో ప్రతి ఇంటి నుంచి చెత్తను సేకరించి తడి చెత్త, పొడి చెత్త ను వేరు చేసి కేంద్రానికి తరలించి ,ఎరువులను తయారుచేసి రైతులకు విక్రయించాలని సూచించారు.అలానే చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలని ఎలా నిర్వయించాలో తగు సూచనలు ,సలహాలు ఇచ్చారు. ఆమె వెంట డిప్యూటీ ఎంపిడిఓ రామునాయుడు పంచాయతీ కార్యదర్శి రమణ ఉన్నారు.

## తెలుగు బిడ్డ మురళి ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు

### ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్ తన నివాసం వద్ద విలేకర్ల సమావేశంలో తెలియజేశారు



**అచ్చుతాపురం, మే 10, మేజర్‌న్యూస్:**అనకాపల్లి జిల్లా... అచ్చుతాపురం మండలం ఎస్‌టి బి ఎల్ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ నివాసం వద్ద మీడియా సమావేశంలో మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్కు. ధన్యవాదాలు తెలుపుతూ..లిపాకిస్తాన్ తో జరుగుతున్న యుద్దంలో మన తెలుగు బిడ్డ మురళీ నాయక్ వీర మరణం పొందడం తీవ్ర వేదనను కల్గించింది అని విచారం వ్యక్తం చేసిన ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ఆపరేషన్ సిందూర్ లో భాగంగా జమ్మూ కాశ్మీర్ యుద్ధభూమిలో విరోచితంగా పోరాడుతూ మన తెలుగు బిడ్డ సత్యసాయి జిల్లా కల్లితండాకు చెందిన జవాను మురళీ నాయక్ వీర మరణం పొందడం పట్ల తీవ్రఎలమంచిలి నియోజవర్గం ఎమ్మెల్యే. తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.దేశ రక్షణ కోసం ప్రాణాలు విడిచిన మురళీ నాయక్ వీర మరణం తెలుగు ప్రజలకే కాక దేశ ప్రజలందరికీ స్పూర్తి దాయకం అని పేర్కొన్నారు.

పాకిస్తాన్‌తో యుద్దంలో మురళీ నాయక్ ప్రదర్శించిన ధైర్యసాహసాలకు మన తెలుగు రాష్ట్రాల తరపున జేజేలు పలికారు.మురళీ నాయక్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుడ్ని ప్రార్థిస్తు వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాలుగా మురళీ నాయక్ కుటుంబాన్ని ఆదుకుంటుంది అని తెలియజేసారు. సైన్యానికి మరింత విజయం సాధించాలని ప్రత్యేకమైన పూజలు రేపు మధ్యాహ్నం బయలుదేరి మధురై వెళ్లడం జరుగుతుంది అక్కడ నేరుగా ప్రత్యేక పూజలు నిర్వహించి అలాగే ఎలమంచిలి నియోజకవర్గంలో మరింత అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఆయన అన్నారు మరియు ఈ నెల 15 వ తారీఖున యలమంచిలి గవర్నమెంట్ డిగ్రీ కళాశాల లో మెగా జాబ్ మేళా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా గోడ పత్రికను యలమంచిలి నియోజకవర్గం శాసన సభ్యులు శ్రీ సుందరపు విజయ్ కుమార్ ఆవిష్కరించారు,ఈ జాబ్ మేళా లో 15 బహుళ జాతీయ కంపెనీ లు పాల్గొంటున్నాయని కావున నిరుద్యోగ యువతీ, యువకులు ఈ సువర్ణ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన వీర మహిళ మోటూరు త్రివేణి, బయలపూడి రామదాసు, టెక్కలి పరశురాం, జనపరెడ్డి శ్రీనివాసరావు, ద్వారపూడి బాబ్జి, పిన్నమరాజు వాసు రాజు, చిన్ని శ్రీనివాసరావు,టిడిపి బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదిరులు పాల్గొన్నారు..

## మునగపాక స్మశాన వాటిక అభివృద్ధి



**మునగపాక, మే 11, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక పెంటకోట వారి స్మశాన వాటిక సుందరవందంగా పంచాయతీ సర్పంచ్ ,పాలకవర్గం తయారు చేశారు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అరకు పార్లమెంట్ పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్ ఆదేశాల మేరకు పంచాయతీ 15వ ఆర్థిక నిధులుతో సిమెంట్ రోడ్లు, రేకుల షెడ్డు,స్ట్రక్చర్, ప్లాట్ ఫారం వేయించామని సర్పంచి తమల అప్పారావు తెలిపారు,పెంటకోట వారి స్మశాన వాటికను ప్రజలు పాలకవర్గం సహకారంతో అభివృద్ధి చేశామని అన్నారు

### వాడాడ గ్రామదేవత పండుగను

# ప్రశాంతంగా నిర్వహించాలి



**బాడంగి, మే 10 , మేజర్ న్యూస్:** మండలంలోని వాడాడ గ్రామంలో ఈనెల 11వ తేదీ నుండి పండుగ ప్రారంభం అవ్వగా 13వ తేదీన సినిమానోత్సవం 14 నా అనుపోత్సవం నిర్వహించడం జరుగుతుందని ఈ పైడితల్లమ్మ గ్రామ దేవత పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని బొబ్బిలి రూరల్ సిఐ కె. నారాయణరావు తెలిపారు శుక్రవారం రాత్రి ఆయన బాడంగి ఎస్సై జె తారకేశ్వరరావు తో కలిసి వాడాడ గ్రామంలో గ్రామ పెద్దలు గ్రామ ప్రజలతో కలిసి గ్రామసభను నిర్వహించారు ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గ్రామంలో బెల్ట్ షాపులు అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు పండుగ సందర్భంగా నిర్వహించే పౌరాణిక నాటకాలకు మైక్ పర్మిషన్ తప్పనిసరి అని ఆయన అన్నారు గ్రామంలోని ప్రజా ప్రతినిధులు, పెద్దలు,ప్రజలు గ్రామ దేవత పండగ ప్రశాంత వాతావరణంలో జరిగేటట్లు చూడాలని పోలీస్ వారికి అన్ని విధాల సహకరించాలని, 24 గంటలు అందుబాటులో ఉంటానని ఏదైనా ఆ సాంఘిక కార్యక్రమాలు జరిగితే పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని ఆ విధమైన సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని స్థానిక ఎస్సై తారకేశ్వరరావు అన్నారు ఈ కార్యక్రమంలో వారితో పాటు గ్రామ సర్పంచ్ పూడి తిరుపతమ్మ, పూడి సూర్యనారాయణ పాల్గొన్నారు.

## 12న మూడవ నేషనల్ తైక్వాండో సెమినార్



**విజయనగరం టౌన్ , మే 10, మేజర్ న్యూస్ :** ఈనెల 12వ తేదీ నుండి 15 వ తేదీ వరకు విజయనగరం రాజీవ్ స్టేడియం లో మూడవ నేషనల్ తైక్వాండో సెమినార్ జరుగుతుందని తైక్వాండో అధ్యక్ష, కార్యదర్శులు గురాన అయ్యలు, సిహెచ్ వేణుగోపాలరావులు తెలిపారు...శనివారం వాళ్ళు మీడియా తో మాట్లాడుతూ ఈ సెమినార్కు ఇరాన్ దేశానికి చెందిన అబ్బాస్ షేక్ ట్రైనర్ గా విచ్చేయుచున్నారని తెలియ జేశాలు. ఈ సెమినార్ 12 వ తేదీ సాయంత్రం 4:00 గంటలకు ప్రారంభం అవుతుందన్నారు. ఈ సెమినార్లో సౌత్ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు పాల్గొంటున్నారన్నారు..




# గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమల ఏర్పాటుకు పెద్దపీట: మంత్రి కొండపల్లి




**రామభద్రపురం, మే 10 మేజర్. న్యూస్:** రాష్ట్రంలో ప్రతి ఇంటిలో ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలన్నదే కూటమి ప్రభుత్వం ముఖ్య ఉద్దేశ్యమని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. మండల పరిధిలోని కొట్టక్కి గ్రామం వద్ద రూ.7కోట్లతో మంజూరైన ఎంఎస్ఎంఈ పార్కుకు శనివారం శిలాఫలకం ఆవిష్కరించారు. బొబ్బిలి ఎమ్మెల్యే బేబీనాయన అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో 4 ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచడానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. ఇందులో భా గంగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు చేస్తుందని అన్నారు. ఒక లక్ష రూపాయల పెట్టుబడి నుంచి రూ.50 కోట్ల పెట్టుబడి పెట్టి పరిశ్రమల స్థాపనకు అవకాశం కల్పిస్తున్నామని, ఈ అవకాశాన్ని ఔత్సాహికులైన యువత వినియోగించుకోవాలని కోరారు. ఎంఎస్ఎంఈ పార్కుల్లో 24 గంటల విద్యుత్, రోడ్ల సౌకర్యం, వ ఎంచినీటి సౌకర్యంతోపాటు ట్రైనింగ్ సెంటర్ కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అలాగే ఈ పార్కుల్లో ఉత్పత్తులు బయటకు తీసుకువెళ్లి రైతులకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యం కలిగించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే లాజిస్టిక్ పార్కులు కూడా ఏర్పాటు చేస్తున్నామని, ఫుడ్ ప్రాససింగ్కు ఈ లాజిస్టిక్ పార్కులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ఆంధ్రప్రదేశ్లో ఈ ఏడాది 50 ఎంఎస్ఎంఈ పార్కులు మంజూరు చేయగా మొదటి విడతగా విజయనగరం జిల్లాలో 4 పార్కులు మంజూరుకు ముఖ్యమంత్రి చంద్రబాబ నాయుడు అవకాశం కల్పించారని తెలిపారు. ఈ పార్కుల ఏర్పాటు ద్వారా ఈ ప్రాంతం అభివృద్ధితోపాటు సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ కల్పిస్తున్నామని అన్నారు. స్కిల్ డవలప్మెంట్ సెంటర్ కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ ప్రాంతంలో వ్యాపారులను అభివృద్ధి చేయాలన్న దృష్టితో ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ముఖ్యంగా రామభద్రపురంలో కూరగాయల మార్కెట్ ఎంతో ప్రసిద్ధి చెందిందని, కోల్డ్ స్టోరేజీలు ఏర్పాటు చేసి దళారీలు లేకుండా రైతులకు మెరుగైన ధరలు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా రైతు సం ఘాలు కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేసేవారికి టెక్నాలజీతోపాటు ఫైనాన్స్ ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రైవేటు పార్టు పాలసీ డవలప్మెంట్ విధానంతో పరిశ్రమల ఏర్పాటుకు ముందంజలో ఉన్నామని, ఈ అవకాశం ఏ రాష్ట్రంలో లేదని, సుమారు రూ. లక్షా 50 వేల కోట్లు బ్యాంకులకు గ్యారెంటీ ఇచ్చి పరిశ్రమలు నెలకొల్పేవారికి రుణాలు ఇచ్చేందుకు ఒక ప్రణాళిక రూపొందించామన్నారు. ఎటువంటి సెక్యూరిటీ లేకుండా బ్యాంకుల ద్వారా రుణాలు పొందవచ్చని సూచించారు. ముఖ్యంగా ఇటీవల కాలంలో ఎన్ఆర్ఆలు ఎక్కువ మంది పరిశ్రమల స్థాపనకు ముందకు వస్తున్నారని, దీనికి ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాలు, రాయితీలే కారణమని అన్నారు. మానవ ఆస్తి ఎంతైనా అవసరమని తెలిపారు. అలాగే రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం చేశారని, దీనివలన రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఎన్నో పథకాలు రూపొంది సు న్నామని తెలిపారు. అలాగే ఈ ప్రాంతంలో పెద్దగెడ్డ ఆనకట్టను అభివృద్ధి చేయడంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, పూర్తిగా అభివృద్ధిని నిర్లక్ష్యంచేసిందని ఆరోపించారు. విద్యా వ్యవస్థను మెరుగుపరచడంలో మంత్రి లోకేష్ ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు.

విజయనగరం పార్లమెంట్ సభ్యుడు కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ అలాగే ఈ ప్రాంతంలో పెద్దగెడ్డ ఆనకట్టను అభివృద్ధి చేయడంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, పూర్తిగా అభివృద్ధిని నిర్లక్ష్యంచేసిందని ఆరోపించారు. విద్యా వ్యవస్థను మెరుగుపరచడంలో మంత్రి లోకేష్ ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. విజయనగరం పార్లమెంట్ సభ్యుడు కలిశెట్టి అప్పలనాయుడు మాట్లా డుతూ విజయనగరం, శ్రీ కాకుళం జిల్లాలు పరిశ్రమల్లో ఎంతో వెనుకబడి ఉన్నాయని, ఈ అపప్రదను తొలగించడానికి కూటమి ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంటుందన్నారు. బుడా చైర్మన్ తెంటు లక్ష్మంనాయఎడు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో వలసలు నివారించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి ఈ పార్కులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ ప్రాంతంలో పరిశ్రమలు స్థాపించినప్పుడు ఈ ప్రాంత ప్రజలకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని స్థానికులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ గొంప కృష్ణ, జనసేన నాయకులు పాలూరి బాబ ఎ, బీజేపీ నాయకుడు మరిశర్ల రామారావు, జనసేన నాయకులు గిరడ అప్పలస్వామి, మర్రావు సురేష్, టీడీపీ నాయకులు మడక తిరుపతిరావు, చింతల రామకృష్ణ, కర్రోతు తిరపతిరావు, ముల్లు రాంబాబు, కరణం విజయభాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇది వీధా ! చేపల చెరువా. సెలవివ్వండి.! కంపు కొడుతున్న ఎం.రావివలస కొత్త వీధి.!

- **వీధి మధ్యలో చెరువు. కారాణాలు చెబుతూ కాలయాపన.!**
- **అధికారులు అలసత్వంతో పడకేసిన స్వచ్ఛ ఆంధ్ర.!**



**మెరకముడిదాం మే 10 మేజర్ న్యూస్:** మండలంలోని ఎం. రావివలస గ్రామం నడి మధ్యన చేపల చెరువును తలపించే విధంగా కొత్త వీధిలో కొన్నాళ్లుగా మురుగు నీరు నిలుచుండడంతో పారిశుధ్యం పడకేసింది. చుట్టు పక్కల ఇళ్ల లో నివసించే వారు ఆ దుర్గంధం తో ప్రత్యక్ష నరకం చూస్తున్నారు. “ మా వైపు రావద్దు మురికి కూపం లో కూరుకు పోతారు అంటూ ఆ మురికి కూపం చుట్టు పక్కల ఇళ్ల వారిని ఆ కూపం వెక్కిరిస్తోంది “. అయినా అధికారులు పట్టించుకోరు. సమస్య పరిష్కారం కాదు. మొత్తానికి ఈ దుర్గంధం తో ప్రజలు రోగాలు పడడం ఖాయం. తరచూ “స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర” కార్యక్రమం చేస్తున్న అధికారులకు ఈ ఎం. రావివలస లో వీధి మధ్యలో ఈ చిన్న పాటి చెరువు కళ్ళకు కనబడలేదా ! లేదా! మాకేంటి సంబందం అని అధికారులు అలసత్వం వహిస్తున్నారా ! అనే దానిపై “ మేజర్ న్యూస్” లోతైన పరిశీలన చేసింది. కొన్ని విస్తు పోయే విషయాలు వెలుగుచూశాయి. వీధి మధ్యలో చెరువును తలపించే ఈ చిన్నపాటి మురికి గుంట ఉన్నట్లు అధికారులకు ఎప్పటి నుండో తెలుసట. దానికి కొన్ని కారణాలున్నాయని షాకు గా చూపిస్తూ కాలయాపన చేస్తున్నారట. అందుకే “మాకేంటి అన్నట్లు” వ్యవహరిస్తున్నారని సమాచారం. మిగతా విషయాల్లో “చీమ చిటిక్కు మన్నా- చటుక్కున లేచి” చర్యలు తీసుకునే అధికారులు ఈనాడు ఎం.రావివలసలో చోటు చేసుకున్న ఈ దారుణం పై ఎందుకు స్పందించరని పెద్ద ఎత్తున సంభందిత అధికారులపై విమర్శలు వస్తున్నాయి. సంబంధిత అధికారులకు సమస్య తెలిసి కూడా కనీసం స్పందించక పోవడంపై తీవ్ర విమర్శలు వస్తున్న తరుణం లో అధికారులు ఇప్పటికైనా స్పందించి దుర్గంధం వెదజల్లుతున్న ఆ మురికి గుంట ను తొలగించి గ్రామస్తులు అస్వస్థతకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

### ఎం. రావివలస పంచాయితీ కార్యదర్శి వివరణ

అవును వీధి మద్య కాలువలో నీరు గురించి నాకు మొదటి నుంచి తెలుసును. దాన్ని తొలగించుటకు కొన్ని సమస్యలున్నాయి. సమస్యకు పరిష్కారము వెతుకు తున్నాను. అప్పుడు మీకు తెలియ జేస్తాం లే అంటూ సమాధానం ఇచ్చారు .




## మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలి

### : ఎమ్మెల్యే శంకర్



**శ్రీకాకుళం, మే 10, మేజర్‌న్యూస్:** స్థానిక ఆర్ట్స్ కళాశాల వాటర్ ట్యాంక్ దగ్గర శాంతి నగర్ కాలనీ లో ఉషోదయ క్లినిక్ ఆర్థోపెడిక్, డెంటల్ కేర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో అత్యవసర వైద్యం కోసం విశాఖపట్నం విజయవాడ తదితర ప్రాంతాలకు పరుగులు పెట్టాల్సి వచ్చేదని, కానీ నేడు శ్రీకాకుళంలో కూడా కార్పొరేట్ స్థాయి అత్యవసర వైద్య సేవలు అందుతుండడం సుఖ పరిణామం అని చెప్పారు. జిల్లాలో ఎందరో స్పెషలిస్ట్ వైద్యులు తమ వైద్య సేవలను ప్రజలకు అందిస్తూ వారిని సంపూర్ణ ఆరోగ్యంగా ఉంచేందుకు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఆసుపత్రిలో వైద్య సేవలు అందుబాటులో ఉంచడంతోపాటు పేదలకు అవసరమైన వైద్యాన్ని తక్కువ ధరలకే అందించాలని సూచించారు. వైద్యో నారాయణ హరి అంటారని అంటే వైద్యుడు దేవుడితో సమానం అని పురాణాలు చెబుతాయని అటువంటి వైద్యులు రోగులను ప్రేమిస్తూ వారికి వైద్య సదుపాయాలు అందజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. భవిష్యత్తులో జిల్లాలో మరిన్ని మల్టీస్ స్పెషలిస్ట్ ఆసుపత్రిలో నెలకొల్పే ప్రజా ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన ఆకాంక్షించారు. అధ్యక్షులు కింజరాపు హరివరప్రసాద్ ప్రముఖ వైద్యులు కింజరాపు అమ్మన్ నాయుడు ,గొండు గంగాధర్ జిల్లా తెలుగు యువత అధ్యక్షులు మెండ దాసునాయుడు , నాయకులు, యువత, కార్యకర్తలు పాల్గొన్నారు.

## "సవరకురిడింగి" రహదారి అభివృద్ధి పై సెల్ఫీ ఛాలంజ్...

**నరసన్నపేట, మే 10, మేజర్‌న్యూస్:** సారవకోట మండలం చిన్నకిట్టాలపాడు పంచాయతీ కె.పీ రహదారి నుంచి సవరకురిడింగి గ్రామంనకు 65 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన రహదారి గ్రామ ప్రజల చిరకాల వాంఛ తీర్చిందని, మండల టిడిపి అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. 2018'వ సంవత్సరంలో నాటి శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి నిధుల మంజూరు చేసి పనులు



ప్రారంభించినప్పటికీ తర్వాత ఏర్పడిన వైసిపి ప్రభుత్వంలో ఈ రహదారి పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రి హోదాలో ఉన్న ధర్మాన కృష్ణ దాస్ ఈ రహదారి నిర్మాణం పై ఇటువంటి చర్యలు చేపట్టలేదు అన్నారు. సెల్ఫీ ఛాలెంజ్ లో భాగంగా టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు అభివృద్ధిని విస్మరించి పనులు ఆపేసిన ప్రతి పని దగ్గరకి స్వయంగా వైకాపా ప్రభుత్వంకి సెల్ఫ్ ఛాలంజ్ విసిరిన సారవకోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కత్తి'రి వెంకటరమణ. అయినను ఆ పనులపై వైకాపా ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టలేదు. 2024 సంవత్సరం సాధారణ ఎన్నికల'లో శాసనసభ్యులుగా గెలుపొందిన బగ్గు రవణమూర్తి సవరకురిడింగి గ్రామ రహదారి నిర్మాణానికి రూ.65 లక్షల "ఉపాధి హామీ మెటీరియల్ కాంపోనెంట్" కింద మంజూరు నిధులు చేయడమే కాకుండా కేవలం 60 రోజుల్లో పక్క బిటి/సిమ్మెంట్ రహదారిని పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొచ్చారు. నేడు టిడిపి మండల అధ్యక్షుడు కత్తిరి వెంకటరమణ మళ్లీ సెల్ఫీతో జరిగిన అభివృద్ధిని ప్రజలకు చూపించారు. తమ చిరకాల వాంఛ నెరవేరడం పట్ల గ్రామ ప్రజలు కూటమి ప్రభుత్వ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేసారు.

## ఇచ్చిన హామీ అమలు చేశా

### : ఎమ్మెల్యే ఎంజీఆర్



**మెలియాపుట్టి, మే 10, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండలం గోకర్ణపురం గ్రామంలోరాధా సాగరం గెడ్డ పై వంతెన నిర్మాణానికి పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు శనివారం శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో తాను ఇచ్చిన హామీ నేడు ఎం జి ఎన్ ఆర్ ఇ జి ఎస్ నిధులు 90 లక్షల రూపాయలతో వంతెన నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ వంతెన నిర్మాణం వలన దశాబ్దాలు కాలమునాటి ఈ ప్రాంత ప్రజల కల నెరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వము దేని అన్నారు. వంతెన లేకపోవడంతో గోకర్ణ పురం ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురయ్యారని, వర్షాలు కురవడంతో గెడ్డ పొంగి రాకపోకలకు ఇబ్బందులు పడి,పలువురు మృత్యువాత గురయ్యారన్నారు. నాడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ అమలు చేయడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నారని వైసీపీ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రకటనలు నమ్మి మోసపోవద్దన్నారు. అలాగే 28 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. గోకర్ణ పురం ప్రజల దాహార్తిని తీర్చేందుకు తన సొంత నిధులు 50 వేల రూపాయలతో నిర్మించిన వాటర్ ట్యాంక్ ను ఎమ్మెల్యే ఎంజీఆర్ ప్రారంభించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నాయకుడని ఆయన రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి లోకేష్ సహకారముతో పాత పట్టణం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నానని అన్నారు. గత ప్రభుత్వం పాలనలో అభివృద్ధిలో 20 సంవత్సరములు వెనుక పడ్డామన్నారు. కూటమి ప్రభుత్వం పాలనలో డోలి మోతలు లేకుండా రహదారుల అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు, కూటమి ప్రభుత్వముతోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యమన్నారు. టిడిపి నాయకులు సలాన మోహనరావు, అనపాన రాజశేఖర్ రెడ్డి, భాస్కర్ గౌడ్, గ్రామ సర్పంచ్ ఎస్. రవి, వై శ్రీనివాస్ రెడ్డి, నంబాల వెంకటరావు, తామాడ భాస్కరరావు, హెచ్ చంద్రశేఖర్, బమ్మిడి జగన్నాథం, బిజెపి నాయకులు సలాన శరత్ కుమార్,ఎంపీడీవో పండా, ఎస్సై రమేష్ బాబు, కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆదేశాలతో కదిలిన యంత్రాంగం

### – ట్యాంకర్లతో త్రాగునీటి సరఫరా




**నరసన్నపేట మే 10, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలో గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న త్రాగునీటి సరఫరా ఇబ్బందులపై, ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి స్పందించి, త్రాగునీటి సరఫరాను మెరుగుపరచవలసిందిగా, ట్యాంకర్ల సహాయముతో త్రాగునీటిని అందించవలసిందిగా మేజర్ పంచాయతీ ఈవోను ఆదేశించారు. శనివారం ఉదయం త్రాగునీరు సరఫరా జరగని కొన్ని ప్రాంతాలకు ట్యాంకర్ల సహాయంతో త్రాగునీరు అందించేందుకు ఈవో ద్రాక్షయిని చర్యలు చేపట్టారు. 12వ వార్డు వార్డు సభ్యులు గొలివి రామారావు, తెలుగు యువత సభ్యులు రావాడ గణపతి ఆధ్వర్యంలో శివనగర్ కాలనీలో త్రాగునీరు అందని ప్రాంతాలకు ఉదయం 7:00 గంటల నుండి మంచి నీరు సరఫరా చెయ్యడం జరిగింది. ప్రజా సమస్యపై తక్షణమే స్పందించి త్రాగునీటిని అందించేందుకు చొరవ చూపిన శాసన సభ్యులు బగ్గు రమణమూర్తికు ,పంచాయితీ అధికారులకు శివనగర్ కాలనీ, గాంధీనగర్ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అత్యంత వైభవంగా కాశీ విశ్వేశ్వర స్వామి శివలింగం పునః ప్రతిష్ట



**ఆమదాలవలస రూరల్, మే 10, మేజర్‌న్యూస్:**ఆమదాలవలస మండలం దూసిపేటలో కాశీవిశ్వేశ్వర స్వామి శివలింగం పునః ప్రతిష్ట కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. శుక్రవారం శివలింగంతో పాటు నవగ్రహాల విగ్రహాలను జలాధివాసం చేశారు. శనివారం క్షీరాధివాసం, దాన్యాధివాసం చేపట్టారు. గ్రామ ప్రజల ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో ఆదివారం ఉదయం ఈ శివలింగం, నగ్రహ విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం అత్యంత వైభవంగా జరుగుతుంది. ఈ సందర్భంగా సూర్య నమస్కారాలు, మహా రుద్రాభిషేకం, ప్రత్యేక యాగాలు నిర్వహించారు. పండితులు మావుదూరు అన్నాజీరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు.

## పాతపట్నంపై నరసన్నపేట జట్టు విజయం



**ఆమదాలవలస, మే 10, మేజర్‌న్యూస్:**ఆమదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరుగుతున్న ఎమ్మెల్యే కప్పు టీ -20 క్రికెట్ టోర్నమెంట్ బుధవారం నరసన్నపేట- పాతపట్నం జట్లు పాల్గొన్నాయి. ముందుగా బ్యాటింగ్ చేసిన పాతపట్నం టీం 16.2 ఓవర్లు లో 86 పరుగులు చేసి ఆల్ అవుట్ అయ్యారు. రెండో బ్యాటింగ్ చేసిన నరసన్నపేట జట్టు 12.1 ఓవర్ లలో 88 రన్లు చేసి విజయం సాధించారు. నాకౌట్ మ్యాచ్ లు కావడంతో ఓడిపోయిన వారు మరి ఆడడానికి కుదరదు. బుధవారం జరిగే ఈ టోర్నమెంట్ కి ముఖ్య అతిథిలుగా న్యాయవాది బొడిగి రమణారావు, కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్ కరకవలస నరసింహమూర్తి హాజరయ్యారు. ముందుగా ఇరుజట్ల ఆటగాళ్లను పరిచయం చేసుకున్నారు. క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్, సిఎంసిసి ప్రతినిధి తమ్మినేని విద్యాసాగర్ తో కలిసి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులతో పాటు లోకల్ బాయ్స్ పాల్గొన్నారు.

## ఆదర్శ ఉద్యోగులకు ప్రోత్సాహకాలు!




**శ్రీకాకుళం, మే 10, మేజర్‌న్యూస్:** 2వ డిపో గ్యారేజ్ ఆవరణలో ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఏప్రిల్, 2025 మాసం నందు అత్యధిక కే.యం.పి.యల్. సాధించుటలో ప్రతిభ కనబరిచిన ఇద్దరు డ్రైవర్లలో ప్రధమ బహుమతి శ్రీ. యస్.అప్పన్న, ఇ.775888 ఏప్రిల్ మాసం నందు 142.62 లీటర్లు డీజిల్ ఆదా చేసినందుకు గాను రూ.500/- ల రూపాయలు, ద్వితీయ బహుమతి కింద యస్.లక్ష్మణ రావు, ఇ.776423, ఏప్రిల్ మాసం నందు 139.85 లీటర్లు డీజల్ ఆదా చేసినందుకు గానూ, వారికి రూ.300/- రూపాయలు బహుమతి ప్రదానం చేయడం జరిగింది. ఈ.పి.కె. నందు ప్రతిభ కనపరిచిన ఏడుగురు ఉత్తమ ఉద్యోగులు: పి.రామక్రిష్ణ, ఇ.456410, కండక్టర్, రూ.100/-లు, ఎస్.జె.రావు, ఇ.775297, కండక్టర్, రూ.100/-లు, జి. కె.నాయుడు, ఇ.776425, డ్రైవర్, రూ.100/- లు, బి.ఆర్. మూర్తి, ఇ.775608, కండక్టర్, రూ.500/-లు, జి. చంద్రరావు, ఇ.450940, కండక్టర్, రూ.400/-లు, కె. వి. రమణ, ఇ.775996, కండక్టర్, రూ.300/-లు చొప్పున ఒక్కక్కరికి నగదు పురస్కారం అందచేయడమైనది. ఇంధన పొదుపు గురించి, ఓ.ఆర్. పెంపుదల గురించి సూచనలు ఇవ్వడం జరిగిందని శ్రీకాకుళం 2వ డిపో మేనేజర్ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో చాణక్య, అసిస్టెంట్ ఇంజనీర్ (మెకానికల్), రమేష్, డి.సి. (ఆయిల్స్), మూర్తి, సేఫ్టీ డ్రైవింగ్ ఇన్స్ట్రక్టర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# టియానిష్ పరిశ్రమలో ముగ్గురు ఒప్పంద కార్మికులకు గాయాలు





పూసపాటిరేగ, మే 10, మేజర్ న్యూస్: మండలంలోని చౌడమ్మ అగ్రహారం పంచాయతీ గ్రైతుల చోడవరం సమీపంలో ఉన్న టియానిష్ పరిశ్రమ లో ఉన్న మైలాన్ డ్రగ్స్ లేబరేటరీ లో రసాయనాలను అన్లోడ్ చేస్తున్న సమయంలో ముగ్గురు గాయపడిన ఘటన ఒకరోజు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ఈ ఘటనలో రసాయనాలకు మంటలు చెలరేగి కొవ్వాడ అగ్రహారం గ్రామానికి పంచాయతీకి చెందిన పప్పల అప్పలనాయుడు ముఖానికి మంటలు చెలరేగడంతో ప్రమాదానికి గురవుగా ఆ కార్మికుడిని విశాఖపట్నం ఓకార్పియో రేట్ ఆసుపత్రిలో పరిశ్రమ యాజమాన్యం చేర్పించడంతో చికిత్స పొందుతున్నాడు.మిగిలిన ఇద్దరు కార్మికులు కొంప పంచాయతీకి చెందినవారు కావడంతో వారు ప్రమాదం నుంచి బయటపడ్డారు. మైలాన్ లేబరేటరీ లో పనిచేసేందుకు సహచర కార్మికుల వలె కొవ్వాడ అగ్రహారం గ్రామానికి చెందిన పప్పల అప్పలనాయుడు శుక్రవారం విధుల్లోకి చేరాడు.

మైలాన్ లేబరేటరీ లో మ్యానుఫ్యాక్చరింగ్ బ్లాక్ 10 లో టి ఎన్ ఎస్ డి లో రసాయనాలను అన్లోడ్ చేస్తున్న సమయంలో రసాయనాలు మంటలు వ్యాపించడంతో అక్కడే విధులను నిర్వర్తిస్తున్న అప్పలనాయుడు ముఖానికి మంటలు అంటుకోవడంతో ముఖ భాగంతో పాటు తల భాగం కూడా తీవ్రంగా గాయాలయ్యాయి. కళ్ళ కూడా మంటలు వ్యాపించడంతో కంటి చూపు మెరుగుపడుతుందా లేదా అన్న దానిపై కార్మికుడు కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తీవ్రంగా గాయాలైన అప్పలనాయుడును పరిశ్రమకు చెందిన యాజమాన్యం విశాఖపట్నం కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స అందిస్తుండగా గుంప పంచాయతీకి చెందిన గులివెందల బాలకృష్ణ, పాలూరి రామ నాయుడు ప్రమాదం నుంచి బయటపడ్డారు.

## కళ్యాణ వేడుకకు హాజరైన ప్రభుత్వ విప్ జగదీశ్వరి



గుమ్మలక్ష్మీపురం, మే 10, మేజర్ న్యూస్: జియ్యమ్మవలస మండలంలో అంకవరం గ్రామానికి చెందిన సొంటేనా శ్రీరాములు నాయుడు, సుమతి దంపతులు ఆహ్వానం మేరకు సొంటేనా వారి కళ్యాణ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులు చి.సురేష్ కుమార్, సంధ్యారాణి లను ప్రభుత్వ విప్, కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి శనివారం ఆశీర్వదించారు. నూతన వధూవరులు ఆయురారోగ్యాలతో సుఖ దాంపత్యంతో ఉండాలని ఆశీర్వదించారు. ఆమె వెంట జియ్యమ్మవలస మండల పార్టీ అధ్యక్షులు పల్ల రాంబాబు, నాయకులు దత్తి లక్ష్మణరావు, డొంకాడ రామకృష్ణ, లంకా గోపాలం, గురనా శ్రీరామ్మూర్తి నాయుడు, దాసరి రామారావు నాయుడు, జోగి భుజంగరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## ఉచిత కుట్టు శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి



గుమ్మలక్ష్మీపురం, మే 10, మేజర్ న్యూస్: మహిళలకు కూటమి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని, ప్రభుత్వం స్వయం ఉపాధి ద్వారా కల్పిస్తున్న ఇటువంటి శిక్షణలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యులు తోయక జగదీశ్వరి అన్నారు. శనివారం కురుపాం మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ సహకారంతో నిర్వహించనున్న ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి మాట్లాడుతూ, పేద బడుగు బలహీన వర్గాల కుటుంబాలకు కుట్టు మిషన్ల శిక్షణ ఆర్థిక భరోసా కల్పిస్తుందన్నారు. మహిళలు ఈ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిక్షణ ద్వారా మహిళలకు స్వయం ఉపాధి కల్పన చేకూరి కుటుంబంలోని ఆర్థిక స్థితిగతులు మెరుగుపడేందుకు ప్రభుత్వం ఈ ఉచిత శిక్షణ కార్యక్రమాలను చేపడుతుందన్నారు. ఈ శిక్షణలో పాల్గొన్న మహిళలకు ఎమ్మెల్యే పలు సూచనలు, సలహాలను అందజేశారు. మహిళలు ఈ శిక్షణలో రాణించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కలిసెట్టి కొండయ్య , నియోజకవర్గ మహిళా కార్యదర్శి వెంపటాపు భారతి, ఎంపీడీవో జే. ఉమామహేశ్వరి, నాయకులు విప్లవ కుమార్, శ్రీనివాసరావు, రామకృష్ణ, సుబ్బలక్ష్మి, శిక్షణ నిర్వాహకులు గుల్ల రాజేష్, మహిళలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జవాన్ మురళి నాయక్‌కు జోహార్లు




పార్వతీపురం, మే 10, మేజర్ న్యూస్ : భారత్ పాకిస్తాన్ మధ్య జరుగుతున్న కాల్పులలో గురువారం దేశం కోసం పోరాడే వీర మరణం పొందిన వీర జవాన్ మురళి నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని పార్వతీపురం నగరంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బి రవికుమార్ మాట్లాడుతూ , ఉమ్మడి అనంతపురం జిల్లా గోరంట్ల మండలం తల్లి తండా గ్రామానికి చెందిన రైతు బిడ్డ అయిన వీర జవాన్ దేశం కోసం ప్రాణాలు ను అర్పించి చరిత్రలో నిలిచిపోయారన్నారు. మురళి నాయక్ కుటుంబాన్ని కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కొన్ని రోజుల క్రితం పాకిస్తాన్ ఉగ్రవాదుల పర్యటకులను మతం పేరు తెలుసుకొని దారుణంగా మట్టి పెట్టడం నీచాతి నీచమైన చర్య అని తీవ్ర స్థాయిలో విమర్శించి మాట్లాడారు. ప్రస్తుతం జరుగుతున్న యుద్ధానికి రాజకీయాలు అతీతంగా భారతదేశంలోని ప్రజానీకమంతా, భారతదేశ సైన్యానికి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు వికాస్,చరణ్ ,సుదీర్, కిరణ్ నాని,పవన్, శైలజ, హేమలత తదితరులు పాల్గొన్నారు.

## మురళీనాయక్‌కు నివాళులర్పించిన పల్లా



పాత గాజువాక, మే 10, మేజర్ న్యూస్: సమర సింధూరంలో పాకిస్తాన్ దాడుల్ని ఎదుర్కొని దేశం కోసం ప్రాణాలు తృణపాయంగా అర్పించిన అమరవీరుడు భారతమాత ముద్దుబిడ్డ మురళి నాయక్ చేసిన పోరాటం చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ రీతిలో మిగిలిపోతుందని గాజువాక శాసనసభ్యులు, ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు కొనియాడారు. శనివారం గాజువాక పార్టీ కార్యాలయంలో మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి మౌనం పాటించి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, గాజువాక నియోజకవర్గ పరిశీలకులు ఎం వి ఆర్ చౌదరి, గాజువాక నియోజవర్గ బీసీ సెల్ అధ్యక్షులు తమరి శివప్రసాద్, మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ, గోమాడ వాసు, మొలకలపల్లి పెంటయ్య, విందుల రాజు, చెరుకూరు నాగేశ్వరరావు, ఎండి ముర్తజ, స్వర్ణపూడి రాంబాయి, జయలత, సరోజినీ, ఎండి ఆఫీజ నివాళులు అర్పించారు

## గాజువాక పోలీస్ స్టేషన్‌లో స్వచ్ఛభారత్



పాత గాజువాక, మే 10, మేజర్ న్యూస్: మహాత్మా గాంధీ ఆశయ స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు గాజువాక భాజపా కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు తెలిపారు.పోలీస్ స్టేషన్ కాంప్లెక్స్ ఆవరణలో స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా శనివారం శుభ్రత పనులను చేపట్టారు.సీఐ పార్థసారథితో కలిసి పరిసరాలను శుభ్రం చేశారు.ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ ఆరోగ్య సమాజ స్థాపన లో ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ప్రతి ఏటా ప్రభుత్వ కార్యాలయాల వద్ద స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వస్తున్నట్లు తెలిపారు.పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు.ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్జె నజీర్,భాజపా,జనసేన నాయకులు గూటూరు శంకరరావు,బాటా శ్రీనివాస్,బొండా ఎల్లాజీ,రోహిణి,నాగేశ్వరరావు,రౌతు గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## స్టీల్ ప్లాంట్ ప్రైవేట్‌కరణ ఆపాలి



పాత గాజువాక, మే 10, మేజర్ న్యూస్: జీవీఎంసీ ఎదురుగా గల గాంధీ పార్క్ వద్ద స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ కరణ ఆపాలని అఖిల పక్ష ట్రేడ్ యూనియన్ సిఐటి యు జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష శిబిరం నిర్వహించి 1500 రోజులు అయింది. ఈ సందర్భంగా గాజువాక జి వి ఎం సి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గాజువాక జనరల్ సెక్రెటరీ గొలగాని అప్పారావు మాట్లాడుతూ కార్మికుల శ్రేయస్సు, దేశ రక్షణ కోసం ప్రభుత్వ సంస్థలు కాపాడు కోవాలన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ కరణ నిలుపుదల చేస్తున్నట్టు కేంద్ర ప్రభుత్వ ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఐక్య పోరాటంతో ఉద్యమం ఉధృతం చేస్తామన్నారు . ఉ రు కూ టి రాజు, నూక రాజు, ముద్దాడ ప్రసాద్, శేషు , ఈశ్వరరావు, కిరణ్ తదితర జి వి ఎం సి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు శనివారం నిరాహార దీక్షా శిబిరంలో కూర్చున్నారు.

## గంజాయి సేవిస్తున్న ఐదుగురు అరెస్టు



నెల్లిమర్ల, మే 10, మేజర్ న్యూస్: నెల్లిమర్ల చంపావతి నదీ తీరంలో గంజాయి సేవిస్తున్న ఐదుగురు వ్యక్తులను నెల్లిమర్ల పోలీసులు అరెస్టు చేశారు. స్థానికుల సమాచారం మేరకు శనివారం నెల్లిమర్ల ఎస్ఐ బి గణేష్ సిబ్బందితో దాడులు నిర్వహించారు. చంపావతి నదీ తీరంలోని తుప్పల చాటులో గంజాయి సేవిస్తున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకోవడంతో పాటు వారి వద్ద నుంచి 100 గ్రాములు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులను పోలీసుల విచారించగా విద్యార్థులుగా తేలింది. ఒరిస్సా రాష్ట్రం రాయగడ నుంచి గంజాయి కొనుగోలు చేసి వినియోగిస్తున్నట్లు తెలిసింది. వీరు కాలేజీలో చదివినప్పుడే గంజాయికి అలవాటు పడినట్లు విచారణలో తేలింది. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. దాడుల్లో ఎస్ఐ మూర్తి, విఆర్ ఓ రెడ్డి గోవింద సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్తవలస ఆనకట్టను ఆధునీకరించాలి



**సీతానగరం మే 10 మేజర్ న్యూస్:** మండలంలోని కొత్తవలస ఆనకట్టను ఆధునీకరించాలని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. శనివారం కాంగ్రెస్ పార్టీ ఓబీసీ పార్వతీపురం మన్యం జిల్లా చైర్మన్ వంగల దాలినాయుడు, మండల అధ్యక్షులు తీళ్ళ గౌరీ శంకరరావు, సాలూరు నియోజకవర్గం ఇంచార్జ్ గేదెల రామకృష్ణ తదితరులు సీతానగరం మండలంలోని సువర్ణముఖి నదిపై దాదాపు బ్రిటిష్ కాలంలో నిర్మించిన ఆనకట్టను పరిశీలించారు. ఆనకట్ట పై రహదారి ఇరుకుగా ఉండటం, ఓవైపు పెద్దపెద్ద బండరాళ్లతో భయంకరమైన లోయ ఉండటంతో ప్రజలు భయం భయంగా ఆమె కట్టపై ప్రయాణాలు సాగిస్తున్నారన్నారు. రహదారిని వెడల్పు చేయాలన్నారు. అలాగే ప్రమాదవశాత్తు జారి ఇటువైపు లోయలో, నది నీటిలో పడిపోకుండా ఉండేందుకు ఇరువైపులా ప్రమాదాన్ని నివారించే గార్డ్ రెయిల్స్ ఏర్పాటు చేయాలన్నారు. గార్డ్ రెయిల్స్ ఏర్పాటు చేస్తే ఆనకట్ట పై నడిచే పాదచారులు, వాహనాలు ఆనకట్ట అంచు నుండి పడిపోయే ప్రమాదాలు నివారించవచ్చు అన్నారు. వర్షాకాలం వస్తే ఈ ఆనకట్ట వద్ద ఏటా మృతదేహాలు లభ్యం కావడం సర్వసాధారణమైందన్నారు. ఈ ఆనకట్ట పైనుండి మక్కువ, సాలూరు, సీతానగరం, పార్వతీపురం తదితర మండలాలతో పాటు ఒడిశా కు చెందిన కొన్ని గ్రామాల ప్రజలు కూడా రాకపోకలు సాగిస్తున్నారన్నారు. వర్షాకాలం వస్తే దాదాపు ఈ ఆనకట్టపై ప్రయాణాలు ప్రమాదకరంగా ఉంటున్నాయన్నారు.

భయం భయంగా గుండె గుప్పెట పట్టుకొని ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారన్నారు. ఏమాత్రం అడుగు జారినా, ఆదమరిచిన అదే ఆఖరని, అంతే సంగతులు అన్నారు. ప్రస్తుతం ఆనకట్ట గోడలు బీటలు వారాయన్నారు. గోడల్లో చెట్లు మొలవటంతో ఆనకట్ట పటుత్వం సన్న గిల్లిందన్నారు. షర్టర్ల వద్ద చెట్లు, చెత్త ఇరుక్కు పోయిందన్నారు. ప్రస్తుతం ఆనకట్ట నిర్లక్ష్యానికి గురైందని ఆరోపించారు. 2016లో అప్పటి శాసనసభ్యులు బొబ్బిలి చిరంజీవులు, శాసన మండల సభ్యులు ద్వారపురెడ్డి జగదీష్ తదితరుల ఆధ్వర్యంలో నీరు చెట్టు పథకంలో గేటు, షర్టర్ల పునర్నిర్మాణ పనులు చేపట్టారన్నారు. ప్రస్తుతం వాటికి మరమ్మత్తులు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. బీటలవారిన గోడలకు మరమ్మత్తులు చేపట్టాలన్నారు. ఆనకట్ట రహదారిని వెడల్పు చేసి, మరమ్మత్తులు చేపట్టాలన్నారు. ఆనకట్ట వద్ద వంతెన నిర్మాణం చేపడితే ఎక్కువ పొలాలకు సాగునీరు అందే అవకాశం ఉందన్నారు. కాబట్టి కొత్తవలస ఆనకట్ట వద్ద వంతెన నిర్మాణం చేపట్టి భయానక ప్రయాణాలను, ప్రమాదాలను నివారించాలని కోరారు.

## 20న జరిగే సమ్మెను జయప్రదం చేయాలి



**పాత గాజువాక, మే 10, మేజర్ న్యూస్:** విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మిక హక్కుల రక్షణకై మే 20 న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేద్దామని స్టీల్ సిఐటియు గౌరవాధ్యక్షులు జె అయోధ్య రామ్ పిలుపునిచ్చారు. శనివారం స్టీల్ సిఐటియు ఆఫీస్ బేరర్స్ సమావేశం స్టీల్ సిఐటియు అధ్యక్షులు వైటి దాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జె అయోధ్య రామ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన ప్యాకేజీలో 1594 కోట్ల రూపాయలు విశాఖ స్టీల్ ప్లాంట్ కు రావాల్సి ఉందని, వీటిని మూడు విడతల గా చెల్లిస్తారని ఆయన వివరించారు. ప్లాంట్ ఆర్థిక పరిస్థితి గత నెల 72 కోట్ల రూపాయలు ప్రాఫిట్ వచ్చిందని ఆయన అన్నారు. గతంలో ప్లాంట్ ఆర్థిక పరిస్థితి బాగుంటే కార్మికులకు పూర్తి జీతాలు చెల్లిస్తామని, హెచ్ఆర్ఏ పునరుద్ధరిస్తామని, కరెంటు చార్జీలు తగ్గిస్తామని వల్లె వేసిన యాజమాన్యం నేడు వాటిపై ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం దురదృష్టకరమని ఆయన అన్నారు. దీనికి ప్రధాన కారణం లేబర్ కోడ్స్ అమలులోకి రాకమునుపే కేంద్ర ప్రభుత్వం ఆదేశాలతో స్టీల్ యాజమాన్యం వాటిని ఇక్కడ అమలు చేస్తోందని ఆయన వివరించారు. అందులో భాగంగానే నేడు ప్లాంట్ లో మానవు వనరులపై జరుగుతున్న దాడిగా ఆయన అభివర్ణించారు. ఈ సమ్మె ప్రాధాన్యతను, కార్మిక హక్కుల పై జరుగుతున్న దాడిని కార్మికులకు వివరించి సమ్మెకు సన్నద్ధం చేయడం ప్రతి స్టీల్ సిఐటియు కార్యకర్త మొదటి ప్రాధాన్యత గా తీసుకొని సమ్మెను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి యు రామస్వామి మాట్లాడుతూ పూర్తి రా మెటీరియల్ సమకూర్చిన తరువాతే బ్లాస్ట్ ఫర్నిస్-3 ప్రారంభిస్తానని స్టీల్ కార్యదర్శి బ్లాస్ట్ ఫర్నిస్ సందర్శనకు వచ్చినప్పుడు చెప్పారని ఆయన అన్నారు. కానీ నేడు ప్లాంట్ లో బ్లాస్ట్ ఫర్నిస్-3 జూన్ 10న ప్రారంభిస్తే జూన్ నెలాఖరు వరకే రా మెటీరియల్ అందుబాటులో ఉందని ఆయన వివరించారు. ప్లాంట్ లో మానవ వనరుల కొరత వల్ల పని ప్రదేశంలో భద్రత ప్రశ్నార్థకంగా మారిందని, అందుకు ఉదాహరణే బ్లాస్ట్ ఫర్నిస్-1 లో జరిగిన ప్రమాదం అని ఆయన అన్నారు. ఈ సమ్మెలో ప్రధానంగా మన ప్రాణానికి రక్షణ కావాలని, సమాజంలో మనం గౌరవంగా బతకాలని కోరుకోవడమే ఉందని ఆయన వివరించారు. వీటిని మాకు కావాలని చేస్తున్న పోరాటమే మే 20 సమ్మె అని ఆయన అన్నారు. కనుక ఈ సమ్మెలో ప్రతి ఒక్కరూ పాల్గొనే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో స్టీల్ సిఐటియు నాయకులు పి శ్రీనివాసరాజు, బి అప్పారావు, టి వి కె రాజు, మరిదయ్య, బి మహేష్, దేముడు నాయుడు, డి ఎస్ ఆర్ సి మూర్తి, లోకేష్, కె సత్యనారాయణ, మహేష్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీరామ చంద్రమూర్తి, సిహెచ్ వెంకట్రావు, బొంజు బాబు, డి సత్యనారాయణ, వి ప్రసాద్, దుర్గాప్రసాద్, కృష్ణమూర్తి తదితరులతోపాటు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు కార్యదర్శి వి ప్రసాద్ పాల్గొన్నారు.

## కోదండ రామ ఆలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్సీ గాదె




**మెరకముడిదాం, మే 10, మేజర్ న్యూస్:** చెల్లాపురం గ్రామం లో ఇటీవల పునః ప్రారంభం అయిన కోదండ రామాలయాన్ని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె.శ్రీనివాసులు నాయుడు శనివారం ఉదయం దర్శించుకుని సాంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించి ఆ కోదండ రాముని ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా దేవాలయం గొప్పతనం గ్రామ పెద్దలు నుండి అడిగి తెలుసుకున్నారు. 27 అడుగుల ఆలయ శిఖరంతో, 27 అడుగుల ధ్వజస్తంభంతో, మూడున్నర అడుగుల సీతా రామ లక్ష్మణ ఆంజనేయ విగ్రహాలతో , లక్ష్మీ గణపతి మరియు ధనలక్ష్మి ఉపాలయాలతో విలసిల్లుతున్న ఆలయాన్ని గ్రామ ప్రజలు అందరూ భక్తి శ్రద్ధలతో కొలిచి దేవుని కృపను పొందాలని కోరారు. అవసరం మేరకు ఆలయానికి సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ గాదె మాట ఇచ్చారు. ఈ సందర్భంగా పిఆర్ టి యు స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ ఆల్తి రాంబాబు స్వగృహంలో ఎమ్మెల్సీ గాదె.శ్రీనువాసలు నాయుడు ఉపాధ్యాయ సమస్యల పై మాట్లాడారు ఉపాధ్యాయ సమస్యలపై స్పందిస్తూ,సర్వీస్ రూల్స్ సాధిస్తామని, ఎన్నాళ్ళు నుంచో గా ఉపాధ్యాయు లకు సమస్య గా మారిన సీ.పి యస్ విధానం రద్దుకు ప్రయత్నం చేస్తానని చెప్పారు. అలాగే బదిలీల్లో యశ్ జి టి లకు మాన్యువల్ కౌన్సిలింగ్ జరిపి స్తామని, ఎం టి యస్ లకు 12 నెలల జీతం ఇప్పిస్తూ, వారి సర్వీస్ 62 సంవత్సరాలకు పెంపుదల కృషి, రిటైరైన ఏం టి యస్ లను 62 సంవత్స రాల వరకూ కొనసాగించుటకు, తన వంతు ప్రయత్నం చేస్తానని తెలియజేసారు. పార్ట్ టైమ్ ఇన్స్ట్రక్టర్ల సమస్యలు పరిష్కరిస్తామని, బదిలీల్లో విల్లింగ్ ఇచ్చిన సీనియర్ ఉపాధ్యాయులకు పాయింట్లు ఇప్పిస్తామని, 117 జి. ఓ ద్వారా నష్టపోయి దూర ప్రాంతాలకు వెళ్లిన ఉపాధ్యాయులకు అదనపు పాయింట్లు ఇప్పిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో పి ఆర్ టి యు స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ ఆల్తి రాంబాబు,, పి ఆర్ టి యు స్థానిక నాయకులు ఆల్తి శ్రీహరిరావు, మండల యూనిట్ ప్రెసిడెంట్ సింహాద్రి, విజయనగరం అర్బన్ ప్రెసిడెంట్ చిట్టి. రాము నాయుడు, ఏపియుయస్ జిల్లా నాయకులు యస్. రమణ, కోదండ రామాలయం నిర్మాణానికి సహాయ సహకారాలు అందించిన ఆలయ యూత్ కమిటీ సభ్యులు, సహాయ సహకారాలు అందించిన గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు ఈ కార్య క్రమంలో పాల్గొన్నారు.

## ఆసుపత్రి అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యులవ్వాలి: ఎమ్మెల్యే నిమ్మక



**గుమ్మలక్ష్మీపురం, మే 10, మేజర్ న్యూస్:** పాలకొండ ఏరియా ఆసుపత్రి అభివృద్ధి లో అందరు భాగస్వా మ్యులు అవ్వాలని స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అన్నారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ హెూదాలో ఎమ్మెల్యే నిమ్మక జయక్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ఇక్కడి పనిచేస్తున్న వైద్యాధికారులు, సిబ్బంది సమిష్టి కృషితో పాలకొండ ప్రభుత్వ ఆసుపత్రి అంటే రోగులకు ధైర్యం, నమ్మకం భరోసా కలిగేలా సేవలు అందేలా చూడాలన్నారు. ఆక్సిజన్ ను నిల్వ ఉంచే ఏర్పాట్లపై చర్చించారు. సమిష్టి కృషి సహకారంతో రోగులకు మెరుగైన వైద్య సౌకర్యాలను కల్పించాలన్నారు. వైద్య పరీక్షల నిర్వహణపై ఆయన ఆరా తీశారు. ప్రతిరోజు వచ్చే రోగులుకు ,వారికి నాణ్యమైన, సంతృప్తికరమైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులకు సూచించారు. అల్ట్రా సౌండ్ పరీక్షలలో మహిళలకోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఆసుపత్రి పరిశుభ్రత,పారిశుధ్యం మెరుగణకు మరింత చర్యలు చేపట్టాలన్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో మంచి చెట్లు నాటి పచ్చదనం పెంపొందించాలని అభివృద్ధి కమిటీ సభ్యులకు, వైద్యాధికారులుకు ఆయన సూచించారు. మానసిక ప్రశాంతత, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేలా చేద్దామన్నారు. ఆసుపత్రి అభివృద్ధి కి అవసరమైన పరికరాలు ప్రభుత్వం నుండి రప్పించుటకు లేఖ ద్వారంకోరమని ఉన్నారు మరియు తక్షణమే అవ పరికరాలు అందుబాటులో ఉన్న నిధుల నుండి కొనుగోలు చేయమని సూచనలు జారిచేశారు. బయట ఆసుపత్రి లో డిప్యూటేషన్ పై పనిచేస్తున్న ఫిజిసియన్ కె. మోహన్ బాబు ని ఆసుపత్రి శ్రేయస్సు దృష్ట్యా డిప్యూటేషన్ రద్దు పరచి మరలా వెనక్కి రప్పించుటకు తగు చర్యలు తీసుకోమని ఆసుపత్రి సూపరింటెండెంట్ వారిని ఆదేశించుయున్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు అన్నేపు జవరాజు , సురవన్న సరస్వతి , అడప బాబ్జీ , పెనుగొండ రాజశేఖర్ , ఎచ్చెర్ల జయరామ్, మునిసిపల్ చైర్మన్ ఆకుల మల్లీశ్వరి , ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు గర్భాన సత్తిబాబు , వైస్ ఎంపీపీ వాకముడి అనిల్, ఎంపీటీసీ మజ్జి నవీన్ , వెన్నపు శ్రీను , సుందరరావు,శ్రీనుమరియు కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## వైసీపీ నుండి జనసేన పార్టీలోకి చేరికలు



**పాలకొండ, మే 10, మేజర్ న్యూస్:** జనసేన పార్టీ సిద్దాంతాలు మరియు పవన్ కళ్యాణ్ ఆశయాలు పాలకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే జయకృష్ణ చేస్తున్న అభివృద్ధి నచ్చి పాలకొండ నియోజకవర్గం పాలకొండ పట్టణ 10 వార్డుకి చెందిన వైసీపీ వార్డు కౌన్సిలర్ కొంచాడ సరోజని, అరుణ్ దంపతులు పాలకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే జయక్రిష్ణ ఆధ్వర్యంలో జనసేన కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానం పలికారు వారితో పాటు 10 వార్డుకి చెందిన సుమారు 100 కుటుంబాలు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బొమ్మాళి భాను , వైస్ ఎంపీపీ వాకముడి అనిల్, , ఎంపీటీసీ మజ్జి నవీన్ ,పాలకొండ తెలుగుదేశం నాయకులు శ్రీధర్ , నాల్గవ వార్డు కౌన్సిలర్ కోరికన గంగూనాయుడు , ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సంయుక్త కార్యదర్శి జనసేన జానీ ,ప్రశాంత్,రమేష్,వీరఘట్టం నాయకులు మత్స పుండరీకం, సాయి, చరణ్.

## మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక ఆరోగ్య పర్యవేక్షణ ఉండాలి



**పార్వతీపురం,కొమరాడ,మే10, మేజర్ న్యూస్ :** మారుమూల గ్రామీణ ప్రాంతాల ప్రజల ఆరోగ్య విషయమై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని ఆరోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు పేర్కొన్నారు.సుందరాపురం గ్రామంలో శనివారం సందర్శించి వైద్య సిబ్బంది సర్వే చేపట్టిన తీరు,ప్రజల ఆరోగ్య స్థితిగతుల పర్యవేక్షణ చేశారు. ముందుగా అక్కడ నిర్వహించిన వ్యాధినిరోధక టీకా కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఎంతమందికి టీకాలు వేశారు,గడువు తేదీలు పరిశీలించారు. వ్యాక్సిన్ వివిఎం పరిశీలించారు. యువిన్ ఆన్లైన్ నమోదు గమనించారు. గర్భిణీ, బాలింతలతో మాట్లాడి జాగ్రత్తలు సూచించారు. ఎంసిపి కార్డులో వైద్య పరీక్షల వివరాలు పరిశీలించారు. టిహెచ్ఆర్ పంపిణీపై అడిగి తెలుసుకున్నారు.ఓఆర్ఎస్ ప్యాకెట్లు వారి వద్ద ఉండేలా చూసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. పిల్లల బరువును అక్కడ అంగన్వాడీ కేంద్రంలో తూనిక పరికరం ద్వారా గమనించారు.బరువు తక్కువగా గుర్తించిన ఒక పిల్లవాణ్ణి ఎన్ఆర్సీలో ఈ మధ్యనే చేర్పించామని సిబ్బంది తెలియజేశారు. ఎన్సీడి సర్వే వివరాలపై ఆరా తీశారు.నోటి కాన్సర్ కు శస్త్ర చికిత్స చేయించుకున్న వ్యక్తి ప్రస్తుత ఆరోగ్యాన్ని పర్యవేక్షించి మెరుగ్గా ఉందని తెలియజేశారు.అందుకు కారణమైన జీవనశైలి పునరావృతం కాకుండా జాగ్రత్త పడాలని అతనికి సూచించారు.అనంతరం మంచానికి పరిమితమైన వృద్ధుని గృహ సందర్శన చేసి ఆరోగ్య స్థితిపై అడిగి తెలుసుకున్నారు.అదే రోజు కొత్తగా నమోదైన గర్భిణీకి ఆరోగ్య సూచనలు చేశారు.గ్రామస్తులకు దోమల నివారణ,జ్వరాలు,వేసవి జాగ్రతలపై డాక్టర్ జగన్మోహన్ అవగాహన కల్పించారు. గ్రామంలో అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది వి.శారద,రమేష్,జానకి తదితరులు ఉన్నారు.

## సహాయం చేయడంలో ముందుండే కోటేశ్వరరావు



**పార్వతీపురం, మే 10, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలోని గల కురుపాం నందు అంధ వరపు వంశంలో జన్మించిన కోటేశ్వరరావు చిన్న తనంనుంచే పలు రంగాలలో ప్రజాసేవ చేస్తూ నేడు డబ్బది ఆరు సంవత్సరాల వయసు మీద పడినా నూతనోత్సాహంతో కాలానుగుణంగామరిన్ని సేవలతో ప్రజల మన్ననలను పొందుతున్నారు. కురుపాం చుట్టుప్రక్కల ఐదు మండలాలు కొండలు, కోనలు, లోయలుతో నిండిఉండి ఏ సదుపాయాలూ అందుబాటులో లేక వెనుకబడి ఉన్న అక్కడి గిరిజన జనాలను చైతన్య పరచి వారికి నిత్యావస వస్తువులను, ఆహారపు పొట్లాలను అందించారు.అదే విధంగా భయంకర యమకోరలతో విరుచుకు పడిన కరోనా కాలంలో వైద్యులు హెచ్చరించినా, వయసును లెక్క చేయక ప్రజలకందించినసేవలు చరిత్రలో చిరస్మంణీయాలు. అంతే కాదు ఆయనది ఆధ్యాత్మిక చింతనలో అందె వేసిన చేయి అని చెప్పవచ్చు.అలాగే వారి సేవలు మరింత ఇనుమడించుటకు వారికి భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని చుట్టుప్రక్కల మండలాల ప్రజలు భగవంతుని కోరుకుంటున్నారు. అనంతరం శనివారం పత్రికా ముఖంగా ఆయన మాట్లాడుతూ మే నెలలో ఎండలు విపరీతంగా ఉన్నాయని అన్నారు.అలాగే మన్యం జిల్లా కురుపాం మండల కేంద్రంలోని లంకెల చెరువు, కుమ్మరి బంధ, కిల్లక బంధ, జియమ్మ వలస మండలం, తాళ్ల డుమ్మ పంచాయితీ, దాసరి పేట గ్రామంలో ఉన్న వేప కర్ర చెరువు, అకరం బంధ చెరువు,గుమ్మ లక్ష్మీపురం మండలం దుద్దుఖల్ పంచాయితీ ఊట బంద చెరువు, మన్యం జిల్లా కొమరాడ మండలం పాలెం చెక్కవలస, గరుగుబిల్లి మండలం నందివానివలస గ్రామంలో సామంతుల బంధ,ఏగి రెడ్డిబంధలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకం కింద పని చేస్తున్న ఉపాధి కూలీలతో కలిసి వేసవి కాలంలో ఎండ తీవ్రతకు తట్టుకోలేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో తన మనసు చెల్లించి శీతల పానీయాలు అందజేశానన్నారు. ప్రతిరోజు ఇలానే పని వద్దకు వెళ్లి అందజేస్తామన్నారు. 5 మండలాల్లో సుమారు 1500 మందిఉపాధి కూలీలకు కలింగవైశ్య రాష్ట్ర అధ్యక్షులు అంధవరపు కోటేశ్వరరావు ఆయన చేతుల మీదుగా శీతల పానీయాలను అందజేశారు. ప్రజలు కోసం ఎనలేని సేవలు అందిస్తున్నారు.కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్స్ మేస్త్రీలు పాల్గొన్నారు.

## పాచిపెంట గ్రామ దేవత పండుగ ప్రశాంతంగా జరగాలి



**పాచిపెంట, మే 10, మేజర్ న్యూస్:** పాచిపెంట గ్రామంలో మే నెల లో 12 13 14 తేదీలలో జరగబోవు పాచిపెంట గ్రామ దేవత అయినటువంటి శ్రీ శ్రీ శ్రీ నూకాలమ్మ అమ్మవారి పండుగను ప్రశాంతంగా జరిపించుకోవాలని స్థానిక ఎస్సై కే వెంకట సురేష్ సూచించారు. ఈ సందర్భంగా ఎస్సై కే వెంకట సురేష్ మాట్లాడుతూ ముందస్తు చర్యలో భాగంగా పాచిపెంట గ్రామంలో రద్దీగా ఉన్న కూడళ్ళు వద్ద మరియు సమస్యాత్మకమైన ప్రదేశాలలో లా అండ్ ఆర్డర్ దృశ్య నేరాలు నియంత్రణ కొరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గ్రామం మొత్తం పూర్తి స్థాయిలో పోలీసుల నిఘాలో ఉంటుందని అన్నారు. అదే విధంగా పండగ సందర్భంగా గ్రామానికి వచ్చేవారు వారి యొక్క వాహనాలను ప్రభుత్వ జూనియర్ కాలేజ్ వద్ద పెట్రోల్ బంక్ వద్ద ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద పార్కింగ్ చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. పండగ సందర్భంగా గ్రామంలో ఆకతాయిలు అల్లర్లు సృష్టించిన వారిపై శాఖపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. పండుగ మూడు రోజులు పాటు పోలీసుల బందోబస్తును ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలో అమ్మవారి ఉత్సవాలు జరుగుతున్న సమయంలో వాహనాలను రోడ్లపైన నిలపరాదని ఎస్సై కే వెంకట సురేష్ తెలిపారు.




# దుష్ప్రచారం చేసే పోస్టులు పెడితే చర్యలు తప్పవు

## జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి




**పార్వతీపురం, మే 10, మేజర్ న్యూస్ :** భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య యుద్ధ వాతావరణం దృష్ట్యా జిల్లా ప్రజలు/యువత, త్రివిధ దళాలుకు/ కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వాలుకు సహకరించే విధంగా భాద్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చిన జిల్లా ఎస్పీ దేశ సరిహద్దుల వద్ద యుద్దవాతావరణం దృష్ట్యా జిల్లాలో ఎటువంటి ధర్నాలు,ర్యాలీలు,ఆందోళనలు నిర్వహించరాదని, అటువంటి వాటికి అనుమతులు ఇవ్వబడవని ఆదేశాలు జారీ చేసిన జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొన్న నేపధ్యంలో జిల్లా ప్రజలకు, యువతకు, జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,కొన్ని ముఖ్యమైన ఆదేశాలు జారీచేసారు. త్రివిధ దళాలుకు/కేంద్రబలగాలు/ కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వాలుకు సహకరించే విధంగా సహాయ సహకారాలు అందిస్తూ భాద్యతగా వ్యవహరించాలని జిల్లా ప్రజలకు/యువతను జిల్లా ఎస్పీ కోరారు, అదేవిధంగా ప్రస్తుత యుద్ధ తరుణంలో ప్రతీ ఒక్క పౌరుడు ఒక సైనికుడులా భాద్యతగా వ్యవహారించాలన్నారు.దేశ సరిహద్దులలో యుద్ద వాతావరణం దృష్ట్యా జిల్లాలో ప్రజలు, నాయకులు జిల్లాలో ఎటువంటి ధర్నాలు, ర్యాలీలు, ఆందోళనలు నిర్వహించరా దని, ధర్నాలు, ర్యాలీలు,ఆందోళనలకు ఎవంటి అనుమతులు ఇవ్వబడవని జిల్లా ఎస్పీ ఆదేశాలు జారీచేసారు. భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య యుద్ద వాతావరణం నెలకొన్న నేపథ్యంలో దుష్ప్రచారం చేసే పోస్టులు సామాజిక మాధ్యమాల వేదికగా షేర్ చేసిన, పోస్ట్ చేసిన ఆడియో, వీడియో మెసేజ్ ల రూపంలో విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యవహరించిన అటువంటి వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అదేవిధంగా అధికారిక సందేశాలు తప్ప, అనధికార సందేశాలు వ్యాప్తి చెయ్యరాదన్నారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్స్టాగ్రామ్, టెలిగ్రామ్, యూట్యూబ్, ఎక్స్ (ట్విట్టర్) మరియు ఇతర సోషల్ మీడియాలో దేశం/మతాల పట్ల విద్వేషాలు సృష్టించే విధంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు పోస్టులు పెడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం ఏదైనా సందేశం ఫార్వర్డ్ చేసేముందు అది వాస్తవమైనదా కాదా నిర్ధారణ చేసుకున్న పిమ్మట గ్రూపుల్లో షేర్ చేయాలి. అలా కాకుండా సందేశం ఫార్వర్డ్ చేస్తే గ్రూప్ అడ్మిన్లే బాధ్యత వహించాల్సి ఉంటుంది.నిజానిజాలు తెలుసుకోకుండా వివాదాస్పద విషయాలు లేదా తప్పు దారి పట్టించే ఫేక్ న్యూస్ పెట్టడం... వ్యాప్తి చేయడం, అనుచిత/అసభ్య పోస్టులు పెట్టడానికి ప్రోత్సహించటం, సహకరించటం వంటివి చట్టరీత్యా నేరం మతపరమైన, సున్నిత అంశాల్లో వదంతులు/అవాస్తవాలు ప్రచారం చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించేలా పోస్టులు పెట్టరాదు.ప్రతి సామాజిక మాధ్యమాల గ్రూపులను ఎప్పటికప్పుడు సోషల్ మీడియా పోలీసులు, సైబర్ సెల్ పోలీసులతో నిఘా ఉంటుందని. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయొద్దని కోరారు. అలా కాకుండా పోలీస్ వారి ఆదేశాలను మీరి అవాస్తవమైన, విద్వేషపూరితమైన సందేశాలను, ఆడియో, వీడియోలను షేర్ చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడానికి ఏమాత్రం వెనకాడమని. జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, హెచ్చరించారు.

## ప్రజల కోసమే ప్రజా దర్బార్: ఎమ్మెల్యే జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, మే 10 మేజర్ న్యూస్:** కురుపాం నియోజకవర్గంలో ఉన్న ప్రజల కోసమే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం ప్రత్యేక ప్రజాదర్బార్ నిర్వహించారు. నియోజకవర్గంలో పలు గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను వినతులు రూపంలో ఎమ్మెల్యే జగదీశ్వరికి అందజేశారు. వెంటనే పరిష్కారం అయ్యేవి సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి పరిష్కరించారు. మిగతా కొన్ని వినుతులను సంబంధిత శాఖ వారికి బదిలీ చేసి పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా కార్యదర్శి వెంపటాపు భారతి, విప్లవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## కూటమికి తూట్లు పొడుస్తున్న నాయకులకు
# వత్తాసు పలకడం తగదు: రాజారావు



**నెల్లిమర్ల, మే 10, మేజర్ న్యూస్:** కూటమికి తూట్లు పొడుస్తున్న నాయకులకు వత్తాసు పలకడం బిజెపి అధ్యక్షులు రాజేష్ వర్మకి తగదని విశాఖ నార్త్ నియోజకవర్గ టిడిపి పరిశీలకులు సువ్వాడ రవిశేఖర్, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు హితవు పలికారు. నెల్లిమర్ల పట్టణ టిడిపి కార్యాలయంలో శనివారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. టిడిపి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ నిర్వహణపై బిజెపి మండల అధ్యక్షులు మైపాడ ప్రసాద్ ఆహార పదార్థాలు పక్కదారి పడుతున్నాయని అవాస్తవాలు మాట్లాడితే దీనికి బిజెపి జిల్లా అధ్యక్షులు వత్తాసు పలకడం తగదన్నారు. ఇలాంటి ఆరోపణలు చేసిన వ్యక్తిని రాజేష్ వర్మ అభినందించడం సరికాదన్నారు. మైపాడపై చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరికి ఫిర్యాదు చేస్తామని చెప్పారు. అనంతరం టిడిపి జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, కౌన్సిలర్లు కింతాడ కళావతి, అవనాపు సత్యనారాయణ మాట్లాడుతూ అన్నా క్యాంటీన్ భోజనాలు టిడిపి నాయకుల ఇంటికి పార్శిల్స్ వెళుతున్నాయని చెప్పిన మైపాడ నిరూపించాలని హితవు పలికారు. ఆయన బిజెపికి వలస వచ్చినా వైసిపి వాసన పోలేదన్నారు. బిజెపి కూటమిలో భాగస్వామ్యమని మరిచి పోయినట్లు ఉందని ఎద్దేవా చేశారు. బిజెపి అధిష్టానం మైపాడపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు కలిశెట్టి కన్నంనాయుడు, బయిరెడ్డి నాగేశ్వరరావు, పొడుగు కృష్ణవేణి, చందక పెంటంనాయుడు, పంచాది కిరణ్, బయిరెడ్డి కల్యాణ్, కాళ్ల రాజశేఖర్, ముడిమంచి లక్ష్మణ పాల్గొన్నారు.

## నూతన రామ మందిరం నిర్మాణానికి భూమి పూజ



**బొబ్బిలి, మే 10, మేజర్ న్యూస్:** బొబ్బిలి మండలం పిరిడి గ్రామంలోని పోల వీధిలో పురాతన రామమందిరం తొలగించి నూతన రామమందిర నిర్మాణమునకు శనివారం భూమి పూజను నిర్వహిస్తుంటారు. ఋత్వి క్కుల వేదమంత్రాల నడుమ నిర్వహించారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో డాక్టర్ పోల అజయ్ (రాఘవేంద్ర కంటి ఆసుపత్రి యజమాని, వైజాగ్) దంపతులు, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అలాగే గ్రామ ప్రజలంతా అత్యంత భక్తి శ్రద్దలతో పాల్గొని ఈ కార్యక్రమమును విజయవంతముగా నిర్వహించారు. అనంతరం కుటుంబ సభ్యులు పోల శకుంతలమమ్మ , పోల జగన్నాథం నాయుడు, పార్వతమ్మ దంపతులు, ప్రముఖ సివిల్ ఇంజినీర్ శ్రీ పోల మహేశ్వరరావు, రాధారాణి దంపతులు పాల్గొన్నారు. విద్యుత్ శాఖ ఏఇ పోల శశి భూషణ్ సుగుణ దంపతులు , పోల చిన్నం నాయుడు,చౌదరి తవిటి నాయుడు, పోల రామ కృష్ణ,దువ్వాన వెంకటరమణ, పోల జగ్గు నాయుడు, మరడ సాయి శంకర్, కర్రి స్వామినాయుడు మొదలగు గ్రామ పెద్దలు, మరియు స్వచ్ఛంద గ్రామ కార్యకర్తలు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## మద్యపానంతో ఏర్పడే ఆరోగ్య సమస్యలపై అవగాహన



**బొబ్బిలి,మే 10: మేజర్ న్యూస్:** మద్యపానం సేవించడం వలన కలిగే ఆరోగ్య సమస్యల పై ఎక్సైజ్ పోలీసు లు అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ మేరకు బొబ్బిలి మున్సిపాలిటీ పరిధిలోని మేదర బంద్ జంక్షన్ వద్ద గల మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద అసంఘటిత రంగ కార్మికులు, కళాసిలు మొదలగు వారితో కేర్ కమిటీ మద్యపానం చేయడం వల్ల వచ్చే అనర్ధాలు, శారీరిక, ఆరోగ్య సమస్యలు, సామాజిక సమస్యలు, ఆర్థిక సమస్యలు గురించి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ బి. రాముడు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి



**రామభద్రపురం, మే 10 మేజర్ న్యూస్:** లేబర్ కోడ్ చట్టాలకు వ్యతిరేకంగా ఈ నెల 20న జరగనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని అఖిల పక్ష కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద శనివారం జీపుజాతాతో వచ్చి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా కార్యదర్శి కె.సురేష్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్ చట్టాలను తీసుకురావడం అన్యాయమన్నారు. ఈ లేబరోకోడ్ చట్టాలతో కార్మికుల హక్కులకు నష్టమని తెలి పారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు నాయకుడు బలసా శ్రీనివాసరావు, అంగన్వాడీ జిల్లా కార్యదర్శి బి.లక్ష్మీ, పంచాయతీ కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీలకు మాతృ దినోత్సవాలు




**బొబ్బిలి,మే 10: మేజర్ న్యూస్:** ఓం శాంతి బొబ్బిలి ఇందిరమ్మ కాలనీ లోని అంగన్వాడీ సెంటర్ గర్భిణీ స్త్రీలకు బొబ్బిలి బ్రాహ్మా కుమారీస్ సంస్థ సభ్యులు మాతృ దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. కాబోయే మాతృ మూర్తులకు శాలువా వేసి సత్కరించి రవిక,గాజులు, పువ్వులు, పళ్లు, పసుపు, కుంకుమ స్వీట్ పంచి ఘనంగా మాతృ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమం బ్రహ్మా కుమారీస్ మరియు అంగన్వాడీ సిడిపిఓ జాగాన విజయలక్ష్మి సంయుక్తంగా నిర్వహించారు. ఇంకా ఈ కార్యక్రమంలో బ్రహ్మా కుమారీస్ బొబ్బిలి సంస్థ నిర్వాహకులు బికె రాజేశ్వరి అక్కయ్య మాట్లాడుతూ రాజయోగ మెడిటేషన్ ద్వారా తల్లి తన బిడ్డకు గర్భం లో ఉన్నప్పుడు ఆధ్యాత్మిక చింతన పాజిటివ్ వైబ్రేషన్స్ అందించడం ద్వారా బేబీ శారీరకంగా, మానసికంగా ఆరోగ్యం ఉండే బేబీకి జన్మను ఇవ్వగలరని దీనివలన పుట్ట బోయే పిల్లలు భవిష్యత్తులో తల్లి తండ్రికి మరియు సమాజానికి, మాతృ దేశానికి మంచి పేరు తీసుకు రాగలరు అని తెలిపారు. గర్భిణీ స్త్రీలకు ఈ మెడిటేషన్ చాలా చాలా ఉపయోగపడుతుంది అని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ బి. నిర్మల, కె.నీలిమ ఎం. పుష్పలత మరియు బ్రాహ్మా కుమారీస్ సంస్థ సభ్యులు పాల్గొన్నారు. పాల్గొన్న వాళ్ళు అందరూ చాల అలౌకిక అందం ఫీల్ అయ్యామని వారి ఆనందాన్ని తెలియజేయడం జరిగింది.

## మహిళా ఉచిత కుట్టు మిషన్ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**కురుపాం, మే10, మేజర్ న్యూస్:** రాష్ట్ర వెనుకబడిన తరగతుల సహాకార సంస్థ ఆధ్వర్యంలో కురుపాం లో ఏర్పాటు చేసిన మహిళలు కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని రాష్ట్ర విప్ ,ఎమ్మెల్యే తోయక జగధీశ్వరి శనివారం ఉదయం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల-2 లో ప్రారంభించారు... ప్రతీఒక్క మహిళా ఆర్ధికాభివృద్ది కాంక్షిస్తూ కూటమి ప్రభుత్వం బిసి మహిళలు కు కుట్టుమిషన్ శిక్షణ ఇస్తుందని ఈసదావకాశం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 120మందికి కురుపాం లో శిక్షణ పొందేందుకు అవకాశం ఉన్నప్పటికీ ఇప్పటి వరకు96మంది ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకున్నారని అన్నారు.

## ఘనంగా రాజమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం



**పూసపాటిరేగ, మే 10,మేజర్ న్యూస్:** మండలంలోని పూసపాటి పాలెం గ్రామస్తుల ఇలవేల్పు దైవమైన శ్రీ రాజమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. అమ్మవారికి నూతన గుడిని నిర్మించి శాస్త్రోత్తంగా పూజలను నిర్వహించి వేద మంత్రోచ్ఛారణాల నడుమ అమ్మవారిని ప్రతిష్టించి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ప్రత్యేక హెూమాలతో పాటు అమ్మవారి శ్రీ చక్ర ధారణ వంటే ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు. పూసపాటి పాలెం పంచాయతీకి చెందిన వారే కాకుండా పలు గ్రామాలకు చెందిన వారు కూడా దర్శించుకుని మొక్కులను తీర్చుకున్నారు. విచ్చేసిన భక్తులకు అన్న సమారాధన కార్యక్రమాన్ని కూడా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.పలు ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించారు.

## పెద్ద ఎత్తున ప్రజా పదర్శన




**విశాఖపట్నం,మే 10: మేజర్ న్యూస్:** కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మతాన్ని రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటోందని, రాష్ట్రంలో భారీ మెజారిటీతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని సిపిఐ రాష్ట్ర సమితి సహాయ కార్యదర్శులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు, జెవి సత్యనారాయణమూర్తి అన్నారు. సిపిఐ విశాఖ జిల్లా మహాసభల సందర్భంగా కంచరపాలెం మెట్టు నుంచి పాత ఐటిఐ జంక్షన్ వరకు శనివారం పెద్ద ఎత్తున ప్రజా పదర్శన నిర్వహించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో వారు మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం 2014 లో ఇచ్చిన హామీలనే అమలు చేయలేదన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాల కల్పన, నల్లధనాన్ని వెలికితీసి ప్రజలకు పంచుతామన్న హామీలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేయలేదని, సూపర్ సిక్స్ పథకాల హామీతో అధికారంలోకి వచ్చిన రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కూడా హామీలను అమలు చేయలేదని విమర్శించారు. అధికారంలోకి రావడానికి రాజకీయ పార్టీలు ప్రజలను హామీలతో మభ్యపెడుతున్నాయని విమర్శించారు. కూటమి ప్రభుత్వం.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేయలేదన్నారు. పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షల రూపాయలు సమకూరుస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిందని గుర్తు చేశారు.

## అటవీ ప్రాంతంలో అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రత్యేక చర్యలు

**రంగురాళ్ల క్వారీల వద్ద బేస్ క్యాంపులు**

**ఉప - అటవీ పరిధి అధికారి వెంకటరాజు**



**చింతపల్లి, మే 10, మేజర్‌న్యూస్:** చింతపల్లి సబ్ డివిజన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో అటవీ సంపదను సంరక్షించేందుకు,అదే క్రమంలో అక్రమాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నట్లు చింతపల్లి ఉప అటవీ పరిధి అధికారి డీ వెంకటరాజు అన్నారు. చింతపల్లి అటవీ శాఖ డివిజన్ పరిధిలో, అటవీ సంపద సంరక్షణను మరింత పటిష్టం చేసేందుకు అటవీ శాఖ ప్రత్యేక ప్రణాళికలు రూపొందించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడు తూ, చింతపల్లి డివిజనల్ అటవీశాఖాధికారి వై.వి. నరసింహారావు ఆదేశాల మేరకు, చింతపల్లి అటవీ పరిధి అధికారి బి. అప్పారావు సూచనలతో, ఈ ప్రత్యేక కార్యాచరణ కొనసాగుతోంద న్నారు. అటవీ ప్రాంతంలో ఎటువంటి అటవీ నేరాలు చోటు చేసుకోకుండా నిరో ధించేందుకు స్ట్రైకింగ్ ఫోర్స్‌తో కలిసి విస్తృతమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నామ న్నారు. ఇందులో భాగంగా, సిగినాపల్లి, గుర్రాలగొంది అటవీ ప్రాంతాల్లోని రంగురాళ్ల క్వారీలలో అక్రమ తవ్వకాలను నియంత్రించేందుకు ప్రత్యేకంగా బేస్ క్యాంపును ఏర్పాటు చేశా మన్నారు. అంతేకాకుండా, విలువైన టేకు తోటలను పరిరక్షించేందుకు, వాటిని అక్రమంగా తరలించకుండా నిరోధించేందుకు ముఖ్యమైన రహదారులు, టేకు తోటల వద్ద రాత్రివేళల్లో స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బందితో గస్తీ ఏర్పాటు చేశామని తెలిపారు. అనుమా నిత వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నామన్నారు. రాత్రి వేళల్లో అడవుల్లో అను మానాస్పదంగా తిరుగుతూ వన్య ప్రాణులను వేటాడటం చట్టరీత్యా నేరమని, అటు వంటి చట్ట వ్యతిరేక కార్యక లాపాలతో పాటు, అటవీ నేరా లకు పాల్పడితే, వారిపై అటవీ చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. మానవాళికి జీవనా ధారమైన అడవులను సంర క్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన గుర్తు చేశారు.అటవీ నేరాలకు సంబంధించిన సమాచారం ఏదైనా ఉంటే వెంటనే అటవీ అధికారులకు తెలియజేయా లని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికా రులు, స్ట్రైకింగ్ ఫోర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వెదజల్లుతున్న దుర్వాసన

**- ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు**

**- సిసి రోడ్డు నిర్మించాలని డిమాండ్**



**డుంబ్రిగుడ, మే10, మేజర్ న్యూస్:** మండల కేంద్రం డుంబ్రిగుడ పై వీధిలో సిసి రోడ్డు లేక మామిడి చెట్టు వద్ద వీధి రోడ్డంతా వర్షాల కారణంగా పూర్తిగా బురద మయంగా మారి పలు చెత్తా చదారాలతో మురుగునీరు అక్కడే నిల్వ ఉండడం వల్ల పలు దుర్వాసనలు వెదజల్లుతున్నాయని డుంబ్రిగుడ గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. దీంతో చెత్తాచెదారాలు, మురుగునీరు నిల్వ ఉండడం వల్ల మలేరియా దోమలు రోజు రోజు వృద్ధి చెంది మలేరియా, టైఫాయిడ్ వంటి రోగుల బారిన పడే అవకాశం ఉందని గ్రామస్తులు భయాందోళన గురవుతున్నారు. గత ఆరు సంవత్సరాలుగా మామిడి చెట్టు వద్ద సిసి రోడ్డు నిర్మించాలని అనేకమార్లు మండల అధికారులకు విన్నవించిన పట్టించుకోకపోవడం విచారకరమని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఈ విషయంపై ఉన్నత అధికారులు స్పందించి తక్షణమే డుంబ్రిగుడ పై వీధి మామిడి చెట్టు వద్ద సిసి రోడ్డు నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## గిరిజనులకు రక్షణ కవచం, పెసా చట్టం

**- చట్టాలను కాపాడుకోవడానికి సమిష్టి కృషి అవసరం**

**- సమతా స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ సుశాంత్, చీఫ్ కో ఆర్డినేటర్ సతీష్**



**చింతపల్లి, మే 10, మేజర్‌న్యూస్:** గిరిజనులకు రక్షణ గా ఉన్న పెసా చట్టాలను, హక్కులను కాపాడు కోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, సమత స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ సుశాంత్ అన్నారు.పల్లె ప్రగతికి పట్టం.స్వయంపాలనకే సొంతం. పల్లెలే దేశానికి పట్టు కొమ్మలు.గ్రామ స్వరాజ్యమే దేశ సౌభాగ్యం. గ్రామ సభలే గిరిజన ప్రగతికి పట్టాభిషేకం అంటూ సమతా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పంచాయతీ విస్తరణ చట్టం 1996 పెసా(పంచాయతీరాజ్ ఎక్స్ టెన్షన్ టు ద షెడ్యూల్డ్ ఏరియాస్ యాక్ట్ 1996 )కమిటీ అత్యవసర సమావేశం చింతపల్లి మండల పరిషత్ సమావేశ మందిరం లో శనివారం నిర్వహించారు. వినియోగదారుల ఫోరం మండల అధ్యక్షుడు పనసల చిట్టిబాబు అధ్యక్షతన నిర్వహించిన ఈ అత్యవసర సమావేశానికి ముఖ్య అతిథిగా సమతా స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ సుశాంత్, చీఫ్ కోఆర్డినేటర్ సతీష్ లు విచ్చేశారు. ఈ సందర్భం గా సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడారు. పంచాయతీల విస్తరణ చట్టం 1996 ప్రకారం పెసా కమిటీకి అనేక హక్కులు కల్పించడం జరిగిందన్నారు. గిరి గ్రామాల సంరక్షణలో పెసా కమిటీ పాత్ర కీలకమైందన్నారు. ఈ చట్టంపై అవగాహన లేక ఇప్పటివరకు ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో అనేక అనర్థా లు చోటు చేసుకున్నా యన్నారు. ఉమ్మడి ఆంధ్రప్ర దేశ్ ఉత్తర కోస్తా ప్రాంతం విశాలమైన అడవులతో కూడుకున్న ప్రాంతం అన్నారు. వ్యవసాయము అటవీ ఉత్పత్తులే ఇక్కడి ప్రజలకు జీవనాధార మన్నారు. నిరక్షరాస్యత, అనారోగ్యం, అజ్ఞానం, ఆర్థిక దోపిడి, కనీస సౌకర్యాల లేమి ఈ ప్రాంత ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలున్నారు. వీటి కారణంగా గిరిజనులు తమ భూములు, వనరులను కాపాడుకోలేక పోతున్నారన్నారు. ఇటువంటి పరిస్థితులలో గిరిజనులలో చట్టాలు, హక్కు ల పట్ల చైతన్యం కలిగించి ప్రభుత్వము చేస్తున్న దోపిడీని ప్రతిఘటించే విధంగా గిరిజను లను సమీకరించడంపై “సమత “ ప్రధానంగా దృష్టి పెట్టిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని ఏజెన్సీ ప్రాంతాలు రాజ్యాంగం లోనే ఐదవ షెడ్యూల్ పరిధిలో ఉండడం వలన స్థానికులైన గిరిజనుల భూములు అన్యాక్రాంతం కాకుండా ఈ చట్టం రక్షణ కల్పిస్తుందన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో బాక్సైట్, లేట రైట్, అభ్రకం, సున్నపురాయి మొదలైన ఖనిజ సంపద పుష్కలంగా ఉన్నాయని అనంతగిరి మండలంలో గిరిజనులకు అవే శాపాలుగా మారాయన్నారు. ఇటువంటి దశలో పెసా చట్టం గిరిజనులకు రక్షణ కవచమని, దానిపై గిరిజనులు పూర్తి అవగాహన పెంచుకోవాలని, గ్రామ గ్రామాన పెసా చట్టం పై సభలు సమావేశాలు నిర్వహించాల్సిన అవసరం ఉందనివారు వివరించారు. గిరిమిత్ర సంఘం (ఎన్ జి వో)గంగరాజు, మండల పరిషత్ సీనియర్ సహాయకులు రామారావు తో పాటు పెసా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల పిల్లలకు కిట్లు పంపిణీ చేస్తున్న ఎంఈఓ

**భవిత కేంద్రం దివ్యాంగులకు కిట్లు పంపిణి**



**అరకులోయ, మే 10, మేజర్‌న్యూస్:** అరకులోయ మండల కేంద్రంలో గల భవిత కేంద్రంలోని దివ్యాంగులకు టీచింగ్ అండ్ లెర్నింగ్ సామాగ్రిని మండల విద్యాశాఖ నెంబర్ 2 అధికారిణి పి. భారతి రత్నం అందజేశారు. స్థానిక భవిత కేంద్రం పాలన పాలనలో ఉన్న 12 మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఆమె కిట్లను పంపిణీ చేశారు.ఈ మెటీరియల్ని భవిత కేంద్రం నిర్వాహకులతో పాటు దివ్యాంగులు సద్వినియోగపరుచుకోవాలని మండల విద్యాశాఖ అధికారిణి భారతి రత్నం కోరారు. ఈ కార్యక్రమంలో ఐ ఈ ఆర్ పి బొర్రా.అజయ్ కుమార్,భవిత కేంద్రం సహాయకురాలు ధన్య శ్రీ,, ఫిజియోథెరపీ డాక్టర్ పద్మకుమారి, మండల స్కూల్ కాంప్లెక్స్ క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు (సీఆర్పీలు) వాసుదేవ్,రమేష్, శ్యాంసుందర్,బలరాం, మాణిక్యమ్మ, పద్మ, లోవతల్లి, ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కొమ్ములవాడలో మావోయిస్ట్ పండన్న అలియాస్ జగన్ అంత్య క్రియలు

**- అంత్య క్రియలలో పాల్గొన్న కుటుంబ సభ్యులు, గ్రామస్తులు**



**చింతపల్లి ,మే 10, మేజర్ న్యూస్:** శేషరాయి అటవీ ప్రాంతంలో జరిగిన ఎదురు కాల్పుల్లో మరణించిన మావో యిస్టు కాకురి పండన్న అలియాస్ జగన్ అంత్య క్రియలు కొమ్ములవాడ గ్రామంలో నిర్వహించారు. ఇటీవల వై రామవరం - జీకే వీధి సరిహద్దు శేషరాయి అటవీ ప్రాంతంలో మావోయిస్టులకు పోలీస్ బలగాలకు జరిగిన ఎదురు కాల్పుల్లో ఇరువురు మావోయిస్టులు చనిపోయిన విషయం తెలిసిందే. చనిపోయిన వారిలో మావోయిస్ట్ కీలక నేత కాకూరి పండన్న అలియాస్ జగన్ సహా మరో మావోయిస్టు రమేష్ మరణించిన విషయం తెలిసిందే. ఈ మేరకు పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ నేపథ్యంలో అల్లూరి జిల్లా గూడెం కొత్త వీధి మండలం దుప్పులవాడ పంచాయతీ పరిధి లోని కొమ్ములవాడ గ్రామం కాకురి పండన్న అలియాస్ జగన్ స్వగ్రామం. దీంతో శనివారం కుటుంబ సభ్యులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో అంతిమయాత్ర నిర్వహించి, అంత్య క్రియలు జరిపారు. కుటుంబ సభ్యులు, బంధువు లు, వివిధ గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి మృత వీరుడు కాకూరి పండన్న అలి యాస్ జగన్ కు జోహార్లతో కూడిన నివాళులు అర్పించా రు. ఈ సందర్భంగా ఆయన అంత్యక్రియలు కొమ్ములవాడ గ్రామంలో నిర్వహించారు.

## శ్రీ వెంకన్న, అలివేలుమంగ, వెంకట పద్మావతి ఉత్సవమూర్తులను ఊరేగిస్తున్న దృశ్యాలు

**- ఘనంగా ముగిసిన శ్రీ వెంకన్న కళ్యాణోత్సవాలు**



**అరకులోయ, మే10, మేజర్‌న్యూస్:** అరకులోయలో వేం చేసి ఉన్న అలివేలు మంగ,వెంకట పద్మావతి,శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవాలు శనివారం ఘనంగా ముగిశాయి.గత మూడు రోజులుగా శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలను శ్రీ వెంకన్న ఆలయ అభివృద్ధి కమిటీ,శ్రీ వేంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవాల కమిటీలు సంయుక్తంగా అత్యంత వైభవోపేతంగా నిర్వహించాయి.ఈ నెల 8వ తేదీ గురువారం ప్రత్యేక పూజా కార్యక్రమాలతో ఉత్సవాలు ప్రారంభమ య్యాయి.అదే రోజు రాత్రి స్థానిక కళ్యాణ మండపం వద్ద భక్త జంటల మధ్య అలివేలుమంగ,పద్మావతి శ్రీ వెంకటేశ్వరస్వామి వారికి కళ్యాణం జరిపించారు.9వ తేదీ శుక్రవారం పండిత గోష్టి, వేద పఠనం చేపట్టగా,10వ తేదీ శనివారం రాత్రి కోట్లాదిమంది ప్రజల ఆరాధ్య దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి, అలివేలు మంగ వెంకట పద్మావతి ఉత్సవమూర్తులను అరకులోయ,ఎండపల్లి వలస అరుకు పరిసర ప్రాంతాల్లో ఊరేగించి భక్తులకు ప్రసాదం పంచి పెట్టారు.శ్రీ వెంకన్న కళ్యాణ మహోత్సవాలను అరకులోయ నియోజకవర్గ ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ ఎస్.దొన్నుదొర,పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్, శ్రీ వెంకన్న ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పెట్టెలి.దాసు బాబు,శ్రీ వెంకన్న కళ్యాణోత్సవాల కమిటీ చైర్మన్ ఎస్.బాలకృష్ణ ప్రారంభించారు. శ్రీ వెంకన్న కళ్యాణోత్సవాలను పురస్కరించుకొని పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.స్థానికులతో పాటు గ్రామాల నుంచి తండోపతండాలుగా తరలివచ్చిన ప్రజలు సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి ఆనందంతో పరవశించిపోయారు.పెద్ద సంఖ్యలో ప్రజలు తరలి రావడంతో రహదారులన్నీ రద్దీగా మారాయి. ఈ ఉత్సవాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక సీఐ ఎల్. హిమగిరి,స్థానిక ఎస్సై జి. గోపాలరావు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.శ్రీ వెంకన్న కళ్యాణ మహోత్సవాల సందర్భంగా ఈ నెల 17వ తేదీ శనివారం అన్న సమారాధన (నారాయణ సేవ) కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు కమిటీల చైర్మన్లు పెట్టెలి.దాసుబాబు,సివేరి. బాలకృష్ణ విలేకరులకు తెలిపారు.శ్రీ వెంకన్న కళ్యాణ మహోత్సవాలను విజయవంతం చేసిన ప్రజలకు ఈ సందర్భంగా చైర్మన్లు కృతజ్ఞతలు తెలిపారు.

## 12న శ్రీ సత్యదేవుని ఆలయంలో వైశాఖ పౌర్ణమి వేడుకలు



**విశాఖపట్నం, మే 10, మేజర్‌న్యూస్:** పూర్ణా మార్కెట్ ఎదురుగా ఇసుకకొండపై వేంచేసియున్న శ్రీ సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో ఈ నెల 12వ తేదీన వైశాఖ పౌర్ణమి వేడుకలు నేత్ర పర్వంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ టి. రాజ గోపాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ స్వామివారి ఆలయము సోమవారం తెల్లవారుజాముున 2.30 గంటలకు తెరచి శ్రీ స్వామి వారి ఆరాదనాది కార్యక్రమం ముగించిన తరువాత ఉదయం 4 గంటలకు ధ్వజస్తంభం పూజలు జరిపించి, అనంతరం ఉదయం 4.30 నుండి మధ్యాహ్నం 2గంటల వరకు మరియు సాయంత్రం 4.30 నుండి రాత్రి 10. 30వరకు భక్తులకు శ్రీ స్వామి వారి దర్శనం కల్పించబడుతుందని తెలిపారు. ఉదయం 4గంటలకు జరుగు ధ్వజస్తంభం పూజలో పాల్గొనేవారు 1116రూపాయలు చెల్లించాలి.శ్రీ సత్యనారాయణ స్వామి వారి ప్రత్యేక వ్రతములు ఉదయం 7గంటలకు రుసుము 1116 రూపాయలు, ఉదయం 8:30కు రుసుము 516రూపాయలు, ఉదయం 10:30 గంటలకు హాజరయ్యేవారు రుసుము 1116రూపాయలు దేవస్థానంలో చెల్లించాలి. శ్రీ స్వామి వారి ఆలయమునకు వచ్చు వాహనదారులు కేజిహెచ్ వైపు నుండి కాకుండా పూర్ణా మార్కెట్ ఎదురుగా దయారాం స్వీట్స్ షాపు ప్రక్కగా నూతనంగా నిర్మించినటువంటి ఘాట్ రోడ్ నుండి మాత్రమే శ్రీ స్వామివారి ఆలయమునకు విచ్చేసి శ్రీ సత్యదేవుని దర్శించుకోవాలని ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ టి. రాజ గోపాల్ రెడ్డి,ప్రధాన అర్చకులు ఫణిహారం. నరశింహమూర్తి ఆచార్యులు భక్తులకు విజ్ఞప్తి చేసారు.

## రెండు కోట్ల రూపాయలతో పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్ ప్రారంభించిన స్పీకర్ అయ్యన్న

- క్యాంపు కార్యాలయంగా వచ్చే నెల నుండి ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటా..



**నర్సీపట్నం, మే 10, మేజర్ న్యూస్:** నర్సీపట్నం ఎంపీడీవో కార్యాల యం వద్ద గల నూతనంగా నిర్మించిన రెండు కోట్ల రూపా యలతో నిర్మించిన పంచాయతీ రాజ్ గెస్ట్ హౌస్‌ను స్పీకర్ అయ్యన్న పాత్రుడు. శ్రీమతి పద్మావతి దంప తులు ఘనంగా ప్రారంభిం ంంంచారు. గతంలో కోటి రూపాయలు మంజూ రు చేసి గెస్ట్ హౌస్ నిర్మాణం ప్రారంభి ంచినప్పటికీ గత ప్రభుత్వం పట్టించు కోకుండా వదిలేసిందని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గార్లకు లెటర్ ద్వారా నిధులు మంజూరు చేయమని కోరగా 48 లక్షలు నిధులు మంజూరు చేశారని స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు. మరొక 50 లక్షలతో పూర్తిస్థాయి అవసరం ఉందని దానితో పూర్తిస్థాయి వసతులతో. గెస్ట్ హౌస్ నిర్మిస్తున్నామని తెలిపారు. అధికారులు నైట్ హాల్ట్ ఉండడానికి ఫైవ్ స్టార్ స్పెషలిటీస్ తో ఏర్పాటు చశామని. మీటింగుకు సంబంధించి రెండు హాల్స్ కూడా సిద్ధం చేశామని ఆయన అన్నారు. నర్సీపట్నం కి అధునాతన గెస్ట్ హౌస్ నిర్మించడం ద్వారా చిరకాల వాంఛ నెరవేరిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. గెస్ట్ హౌస్ మెయింటెనెన్స జిల్లా పరిషత్తు సీఈఓ తో మాట్లాడి వెంటనే నిధులు మంజూరు చేయించారు. గెస్ట్ హౌస్ దగ్గర మంచి గార్డెన్ పెంచాలని ఎంపీడీవోకు ఉషశ్రీ కు ఆదేశాలు జారీ చేశారు. వచ్చే నెల నుండి ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ గెస్ట్ హౌస్ లో ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని ఆయన అన్నారు. త్వరలో ఇదే ప్రాంతంలో సభ రిజిస్టర్ కార్యాలయము. క్యాంటీన్.. ఆడపిల్లలకు ట్రైనింగ్ కోసం మరో బిల్డింగు నిర్మాణానికి ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యన్న సతీమణి పద్మావతి. కౌన్సిలర్ రాజేష్ బాబు. డి ఈ. ఈశ్వరరావు ఎమ్మార్వో రామారావు. ఎంపీడీవో ఉషాశ్రీ. ఏవో రమణబాబు. జనసేన పార్టీ ఇన్చార్జి రాజన్న వీర సూర్య చంద్ర వేములపూడి ఎంపీటీసీ బోలెం రాంప్రసాద్. . మండల పార్టీ అధ్యక్షులు లాలం శ్రీరంగ స్వామి. నేతల విజయ్ కుమార్. కరక సత్యనారాయణ నాలుగు మండలాల మండల పార్టీ అధ్యక్షులు కౌన్సిలర్లు టిడిపి నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## ప్రేమ సమాజంలోని అంధుల పెళ్లికి డాక్టర్ కందుల పూర్తి సహకారం

- పెళ్లి కుమార్తెకు బంగారు తాళిబొట్టు, పట్టు వస్త్రాలు ,వెండి మెట్టెలు అందజేత,
- ప్రేమ సమాజం నిర్వహించే కార్యక్రమాలకు తన సహకారం ఉంటుందని డాక్టర్ కందుల వెల్లడి
- కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీపీ
- ఈనెల 11న జరగనున్న వివాహం



**విశాఖపట్నం, మే 10, మేజర్‌న్యూస్:**మనసున్న మంచి మనిషిగా, అందరి బంధువుగా, ఆత్మీయుడుగా, ఆప్తుడుగా అందరి మన్ననలు అందుకుంటున్న విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు మరో మారు తన సహృదయాన్ని చాటుకున్నారు. ప్రేమ సమాజంలో అంధులైన శివ జ్యోతి, రాఘవేంద్ర లకు జరగబోయే పెళ్లికి పెద్దరికం చాటుకున్నారు. వీరిద్దరికే ప్రేమ సమాజంలో ఈ నెల 11న ఆదివారం వివాహం జరగనుంది. ఈ సందర్భంగా శనివారం డాక్టర్ కందుల నాగరాజు, నలిని దేవి దంపతులు పెళ్లి కుమార్తె శివ జ్యోతి కి బంగారు తాళిబొట్టు, పట్టు వస్త్రాలు, వెండి మెట్టెలు, పసుపు కుంకుమ, స్వీట్లుతో పాటు మరికొన్ని చీరలు అందించారు. అలాగే పెళ్లి కుమారుడు రాఘవేంద్రకు పట్టు వస్త్రాలను అందించారు.



ముఖ్య అతిథి విశాఖ నగర సి పి డాక్టర్ శంఖబ్రత బాగ్చీ చేతుల మీదుగా వీటిని అందజేశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ డాక్టర్ కందుల నాగరాజు సహృదయాన్ని కొనియాడారు. మంచి పనులకు ఆయన ఎప్పుడూ ముందు ఉంటారని ప్రశంసించారు. ప్రేమ సమాజం కార్యవర్గం ఒక మంచి నిర్ణయం తీసుకొని వీరిద్దరికీ వివాహం చేయడం శుభపరిణామం అని అభినందించారు. అనంతరం డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ ప్రేమ సమాజం ఎన్నో సేవా కార్యక్రమాలకు చిరునామాగా నిలిచిందని కొనియాడారు. ఎంతో మందిని అక్కున చేర్చుకొని వారి జీవితాలలో వెలుగును నింపిందని ప్రశంసించారు. నేడు మంచి మనసున్న ఇద్దరికీ వివాహం చేసేందుకు నిర్ణయం తీసుకోవడం అభినందించదగ్గ విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాను కూడా భాగస్వామిని అవ్వడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సీపీకి కృతజ్ఞతలు తెలిపారు. ప్రేమ సమాజం చేపట్టే ఎటువంటి కార్యక్రమానికైనా తన పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని వెల్లడించారు. జాతీయ జర్నలిస్టుల సంఘ కార్యదర్శి, సింహాచలం దేవస్థానం మాజీ కార్యవర్గ సభ్యులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ ఇటువంటి మంచి కార్యక్రమంలో పాల్గొనడం తనకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ప్రేమ సమాజం కార్యవర్గానికి అలాగే సిపిడాక్టర్ శంఖబ్రత బాగ్చీ, డాక్టర్ కందుల నాగరాజు మంచి మనసుకు అభినందనలు తెలియజేశారు. అనంతరం ప్రేమ సమాజం కార్యవర్గం సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చీ , డాక్టర్ కందుల నాగరాజును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రేమ సమాజం అధ్యక్షులు బుద్ధ శివాజీ, కార్యదర్శి హరి మోహనరావు, కార్యవర్గ సభ్యులు ప్రేమ గణపతి రావు, అప్పలరాజు, ఎం.వి.కె.గుప్తా, అలాగే ఎం.శాలివాహన,కె.కృష్ణ, కె.రాజశేఖర్, డాక్టర్.సురేష్, టి.అర్జున, సిపిఐ బుజ్జి, అప్పారావు, ఆధిబాబు, ఇందిరా,ప్రియాంక, కె.రూప,జానకి, శ్రీదేవి, శ్రీలక్ష్మి, కొలగట్ల పద్మ తదితరులు పాల్గొన్నారు.

## మండల పార్టీ అధ్యక్షుడిగా నాలుగవసారి ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డ బంక సత్యం



**ఆనందపురం, మే 10, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలంలోని గండిగుండం గ్రామంలో సర్పంచ్ గన్ రెడ్డి శ్రీనివాసరావు నివాసంలో మండల పార్టీ కమిటీ, మండల అనుబంధ విభాగాల కమిటీ ఎన్నికల కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజకీయాలలో గెలుపోటములు సహజమని కష్టకాలములో పార్టీ అభివృద్ధికి పనిచేసిన వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు కార్యకర్తలే పార్టీకి ముఖ్యమని ప్రజాభిప్రాయం మేరకు కమిటీ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు వైఎస్ఆర్సిపి పార్టీ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలన్నారు. మంచి నాయకత్వం ఉన్న కార్యకర్తలే పార్టీకి బలం అన్నారు. గత ఎన్నికల్లో పోటీ చేసిన వారికి నామినేట్ పోస్టులు మొదట ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. కార్యకర్తల మనోభావాలకు అనుగుణంగా నాయకులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. కార్యకర్తల్లో చిన్నచిన్న అభిప్రాయ బేధాలు ఉన్న అందరిని ఏకతాటి పైకి తీసుకు రావలసిన బాధ్యత నాయకులు పై ఉందన్నారు.కార్యకర్తల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని నాయకుల ఎంపికలను చేస్తామన్నారు.మండల పార్టీ అధ్యక్షుడిగా గత పది సంవత్సరాలుగా పార్టీ పటిష్టతకు పనిచేస్తున్న బంక సత్యనారాయణను నాయకులు కార్యకర్తలు ఏకగ్రీవంగా మరల పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు. 26 పంచాయతీల నుండి పార్టీ పటిష్టతకు పనిచేసిన వారి పేర్లను జిల్లాస్థాయి అధికారులకు దృష్టికి తీసుకువెళ్లి కమిటీ అభ్యర్థుల పేర్లను ప్రకటిస్తామన్నారు. మండల పార్టీ అధ్యక్షుడిగా గత పది సంవత్సరాలుగా పార్టీ పటిష్టతకు పనిచేస్తున్న బంక సత్యనారాయణను నాయకులు కార్యకర్తలు ఏకగ్రీవంగా మరల పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు. 26 పంచాయతీల నుండి పార్టీ పటిష్టతకు పనిచేసిన వారి పేర్లను జిల్లాస్థాయి అధికారులకు దృష్టికి తీసుకువెళ్లి కమిటీ అభ్యర్థుల పేర్లను ప్రకటిస్తామన్నారు. మండల పార్టీ అధ్యక్షుడుగా ఎన్నికైన బంక సత్యనారాయణకు పూలమాలవేసి అభినందనలు తెలిపారు. బంకసత్యం మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకం ఉంచి మండల పార్టీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న నాయకులకు కార్యకర్తలకు రుణపడి ఉంటానని పార్టీ ఆదేశాల మేరకు కష్టపడి మరల వైసీపీ అధికారంలోకి తేవడానికి తన వంతు కృషి చేస్తానని తనకు నాలుగు పర్యములుగా అధ్యక్షనిగా ఎన్నుకుంటున్నాయకులకి కృతజ్ఞతలు తెలిపారు. మండల పార్టీ అధ్యక్షులు బంక సత్యనారాయణ, గండిగుండం సర్పంచ్ గన్ రెడ్డి శ్రీనివాసరావు, జడ్పిటిసి కోరాడ వెంకటరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, బంటుబిల్లి మణిశంకర్ నాయుడు, బోని అప్పలనాయుడు, పిన్నింటి.రమణ పాండ్రంకి అప్పారావు బొట్ట రామకృష్ణ, చందక లక్ష్మి సూరిబాబు, కోరాడ సూర్య రావు, షినగం దామోదర్ రావు, లెంక రాంబాబు, సిణగం అప్పలరాజు సింహాచలం నాయుడు, బంక శ్రీను, బంక సూర్యనారాయణ, రౌతు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డిపల్లిలో గుర్తుతెలియని మృతదేహం



**పద్మనాభం , మే 10, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలంలోని రెడ్డిపల్లి గ్రామ పంచాయతీ వీఆర్ఏ బోని చంద్రరావు ,బంగారయ్య లకు చెందిన మామిడి తోటలో గుర్తు తెలియని మృతదేహం గుర్తించినట్టు పద్మనాభం సిఐ సిహెచ్ శ్రీధర్ తెలిపారు. మామిడి తోట యజమాని ఇచ్చిన సమాచారం మేరకు సంఘటన స్థలంకి చేరుకుని మృత దేహాన్ని గుర్తించినట్టు సీఐ తెలిపారు .30 నుంచి 35 సంవత్సరాల ,5.5 అడుగుల ఎత్తు గల పురుషుడు వెల్లకిలా పడి ఉన్నట్టు ఆయన తెలిపారు .గులాబి రంగు గడులతో నీలం రంగు ఆఫ్ హాండ్స్ చొక్కా ,తెల్లని చుక్కలు గల నేవీ బ్లూ కలర్ నిక్కరు ధరించి ఉన్నట్టు సీఐ తెలిపారు .తన మామిడి తోటలో గుర్తి తెలియని మృతదేహం ఉందని యజమాని ప్రియాది చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పద్మనాభం సిఐ సిహెచ్ శ్రీధర్ తెలిపారు . ఎవరికైనా మృతుని ఆచూకీ తెలిసిన యెడల 9490617920 , 9177068006 , 08933223558 ఫోన్ నెంబర్లలో పోలీస్ సిబ్బందికి సమాచారం ఇవ్వవలసిందిగా సీఐ తెలిపారు.

## షెడ్యూల్డ్ ఏరియాలో గిరిజనేతరలకు లాటరైట్ అనుమతులు

- లాటరైట్ తవ్వకాలతో గిరిజనుల జీవనోపాధికి దెబ్బ
- మూసుకుపోనున్న గెడ్డలు
- సాగు, తాగు నీటికి కరువు



**దేవరాపల్లి, మే 10, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా నాతవరం మండలం సరుగుడు ప్రాంతంలోని కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తరువాత శరవేగంగా, అడ్డగోలుగా లాటరైట్ తవ్వకాలు చేపడుతున్నారని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి. వెంకన్న పేర్కొన్నారు. శనివారం అయన ఓ ప్రకటన విడుదల చేశారు. అనంతరం అయన మాట్లాడారు. సరుగుడు ప్రాంతంలో లాటరైట్ తవ్వకాలు కోసం 2013 లో 30 వేల ఎకరాలకు బినామీల పేరున ధరఖాస్తులు వచ్చాయని తెలిపారు. నాడు మొదటి ధరఖాస్తుదారుడు కోయ్యూరు మండలం కాకరపాడుకు చెందిన గిరిజనేతరుడు అయిన జర్తా లక్ష్మణరావుకు 121 ఎకారాల్లో అనుమతి ఇవ్వడం, పబ్లిక్ హిరింగ్ జరగడం, దిన్ని గిరిజనులు అందరు ముక్త కంఠంతో వ్యతిరేకించడం జరిగిందన్నారు. అప్పట్లో జర్తా లక్ష్మణరావు గిరిజనుడు కాదని, అప్పట్లో రుజువైందని తెలిపారు. దీంతో మైనింగ్ తవ్వకాలు నిలిచి పోయాయని తెలిపారు. మరల 2021లో అడ్డగోలుగా అనుమతుల పోంది కూటమి ప్రభుత్వ అండదండలతో అడ్డగోలుగా తవ్వకాలు చేపడుతున్నారని వెంకన్న తెలిపారు. ప్రస్తుతం 296,34 హెక్టార్లులో మైనింగ్ వ్యాపారుల తవ్వకాలు జరుగుతున్నాయని తెలిపారు. తవ్వకాలు రాను రానూ నివాసిత ప్రాంతాల దరికి జరిగితే పోడు వ్యవసాయం, కొండకిందన పండించే వరి, ఇతర ఆహార పంటలకు నీటి వసతి లేకుండా పోతుందని అందోళన వ్యక్తం చేశారు. అను మతులకు అవసరమైన గ్రామసభ, పీషా కమిటీ అనుమతి, అటవీ హక్కులు చట్టం, 1/70 చట్టాలను ఈ ప్రభుత్వం పూర్తిగా తుంగలో తోక్కిపెట్టిందని తెలిపారు. ఇంతటి దౌర్భగ్యపు పరిస్థితి మనుపుఎన్నడు లేదన్నారు. లేటరైట్ తవ్వకాలకు వేసిన మార్కింగ్ ప్రాంతాన్ని పరిశీలిస్తే కొండలు, వాటిపైనున్న వివిధ రకాల చెట్లు, మొక్కలు ధ్వంసం అవుతున్నట్లు ఇట్టే అర్థమవుతుందని తెలిపారు. నెలమట్టానికి కోన్ని వందలు అడుగులు లోతుల్లోకి లాటరైట్ తవ్వకాలు జరుగుతున్నాయని, ఇది తీవ్ర ప్రమాదానికి దారి తీస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. చెట్లును ఎటువంటి అనుమతులు లేకుండా తొలగించడం వలన పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు. సిమెంట్ తయారీ, ఇతర నిర్మాణం అవసరాలకు ఉపయోగిస్తున్న లేటరైట్ కు డిమాండ్ ఉండడంతో మైనింగ్ వ్యాపారులు వారికి సహకరిస్తున్న అధికార పార్టీ పెద్దల చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు.

ఒనాతవరం మండలం సరుగుడు ఏరియాలో అన్ సర్వే నెంబర్లు భూముల్లో లేటరైట్ చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. ఐదో షెడ్యూల్ ప్రాంతంలోని గిరిజనుల హక్కులు, వనరులు, ఖనిజాలను కాపాడాల్సిన వారంతా ఒక్కటై లూటీ చేస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. లేటరైట్ తవ్వకాలతో నాతవరం మండలం, అల్లూరి సీతారామ రాజు జిల్లాలోని రాజ వొమ్మంగి మండలంలోని పలు గ్రామాలు ప్రభావిత మవుతున్నాయన్నాయని తెలిపారు. అసనగిరి, సిరిపురం, ముంత, మామిడిలొద్దు, భమిడి కలొద్ది, తొరడ, ఎరకంపేట, సరుగుడు, సుందరకోట, కిండంగి సహా పలు గిరిజన గ్రామాలకు తీవ్రమైన నష్టం వాటిల్లనుందని తెలిపారు. సరుగుడు క్రిందన ఉన్న వేలాది ఎకరాలు భూములకు నీటి వనరులు పూర్తిగా దెబ్బ తింటాయని తెలిపారు. లేటరైట్ తవ్వకాలను వ్యతిరేకిస్తున్న గిరిజనులను ప్రలోభ పెట్టేందుకు లాటరైట్ లీజుదారుని వెనుక ఉన్న నర్సీపట్నానికి చెందిన మైనింగ్ వ్యాపారి డబ్బులు ఇస్తున్నాడు. గిరిజనులను చీల్చి లేటరైట్ తవ్వకాలకు అనేక కుయుక్తులు పన్నుతున్నాడని తెలిపారు. లేటరైట్ లాభం రుచి మరిగిన వ్యాపారులు ఇంకొంతమంది గిరిజనులతో దరఖాస్తులు చేయిస్తున్నారని తెలిపారు.

ఆ దరఖాస్తులకు అనుమతులు లభిస్తే వేలాది ఎకరాల్లో అన్ సర్వే భూములు కొండలు లేటరైట్ తవ్వకాలతో పెద్దపెద్ద లోయలుగా మారుతాయని దీంతో గిరిజనులకు జీవనోపాధి లేకుండా పోతుందని తెలిపారు. మైనింగ్ మాఫియా లాభాలకు గిరిజనుల జీవితాలను ఫణంగా పెట్టి, గిరిజన చట్టాలను ఉల్లంఘించి మంజూరు చేసిన అన్ని లీజులను రద్దు చేయాలని వెంకన్న డిమాండ్ చేశారు.

## నర్సీపట్నం నుండి హైదరాబాదు కు నూతన బస్ సర్వీసులు ప్రారంభం

### ఆర్టీసీ డిపోలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలి: స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**నర్సీపట్నం, మే 10, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం ఆర్టీసీ డిపోలో ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా మెరుగైన సౌక ర్యాలు కల్పించేందుకు డిపో యాజమాన్యం తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు ఆదేశిం చారు. నర్సీపట్నం డిపో నుంచి హైదరాబాద్‌తో పాటు కాకినాడకు ఏర్పాటు చేసిన రెండో సర్వీసును ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లా డుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో నర్సీపట్నం నుండి హైదరాబాద్‌కు ప్రత్యేక సర్వీసు ప్రారంభించడం శు భపరిణామమని అభిప్రాయ పడ్డారు. ఆపై ఆకస్మికంగా ఆర్టీసీ కాంప్లెక్స్ పరిసరాలను పరిశీలించిన గౌరవ స్పీకర్ గారు, రోజూ వేలాది మంది ప్రయాణించే నర్సీపట్నం డిపోలో సౌకర్యాల విషయంలో పెనుభారముందని అసంతృప్తి వ్యక్తం చేశారు. మరుగుదొడ్ల నిర్వహణ సక్రమంగా లేకపోవడం, డిపో భవనాల రంగులు పాడవడం వంటి అంశాలపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి నెల డిపోకు అద్దె రూపేణా వచ్చే రూ.7.90 లక్షల ఆదాయాన్ని వినియోగించి ఈ పనులన్నీ తక్షణమే పూర్తి చేయాలని ఆయన సూచించారు. అదేవిధంగా, డిపో ఆవరణలో ఉన్న పిచ్చిమొక్కలను తొలగి ంచి, పరిసరాలను శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఇలాంటి సమస్యలపై సమీక్ష నిర్వహించి, తగిన చర్యలు తీసుకునేలా రీజినల్ చైర్మన్ దొన్నుదొర కృషి చేయాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు సూచించారు. కౌన్సిలర్ చింతకా యల రాజేష్, వెలమ సంఘం డైరెక్టర్ సూర్యచంద్ర, కె. పద్మావతి డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ (ఆనకాపల్లి). డిపో మేనేజర్ ఎం.ఎస్.ఎస్. ధీరజ్ . డిప్యూటీ మేనేజర్ మోహన్ రావు ట్రాఫిక్ ఇంచార్జ్ ఆచారి మెకానికల్ ఇంచార్జి, మున్సిపాలిటీ కౌన్సిలర్లు, ఇంచార్జ్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు సంవత్సరాలుగా గంజాయి కేసులో పరారీలో ఉన్న నిందితుల అరెస్టు



**నర్సీపట్నం, మే 10, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత రెండు సంవత్సరాలుగా పరారీలో ఉన్న గంజాయి నేరస్థుడు అరెస్టు చేసినట్లు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ తెలిపారు వివరాల ప్రకారం మాకిరెడ్డి రాజశేఖర్, తండ్రి సత్యనారాయణ, వయస్సు 34, గబ్బాడ, నర్సీపట్నం మండలం, అనకాపల్లి జిల్లాకు చెందిన వ్యక్తిని నర్సీపట్నం రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. 2023 సంవత్సరంలో నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి కేసు నమోదు చేశామని, ఈ కేసులో 18 కేజీల గంజాయి . కారు వదిలేసి, నిందితుడు పరారైనాడు. అప్పటి నుంచి అతడు పోలీసులను తప్పించుకుంటూ వచ్చాడు. నమ్మకమైన సమాచారం ఆధారంగా రూరల్ ఎస్ఐ రాజారావు మరియు పోలీస్ సిబ్బంది జాగ్రత్తగా చర్యలు తీసుకుని, పాత నేరస్తుడైన ముద్దాయిని పట్టుకొని అరెస్టు చేశామని తెలిపారు.

## దేశ రక్షణ నిధికి ఒక నెల వేతనం అందజేసిన అయ్యన్నపాత్రుడు



**నర్సీపట్నం టౌన్, మే 10, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఒక నెల వేతనాన్ని జాతీయ రక్షణ నిధికి శనివారం విరాళంగా అందజేశారు. ఆన్‌లైన్ పేమెంట్ ద్వారా ఈ విరాళాన్ని ఆయన జమ చేశారు. ఈ సందర్భంగా గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, మన దేశ సాయుధ దళాలు ఉగ్రవాదాన్ని నిర్మూలించేందుకు చేస్తున్న ధైర్యసాహసాలు ప్రతి భారతీయునిలో గర్వాన్ని కలిగించే అంశమన్నారు . దేశ రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడుతున్న వీర జవాన్లకు సంఘీభావంగా నా వంతుగా ఒక నెల వేతనాన్ని జాతీయ రక్షణ నిధికి విరాళంగా ఇచ్చానన్నారు . ఉగ్రవాద నిర్మూలనలో సాయుధ దళాలు ప్రదర్శిస్తున్న ధైర్యసాహసాలు దేశ ప్రజలందరికీ గర్వకారణంగా నిలుస్తున్నాయని ఆయన అన్నారు.

## ఘనంగా అభయాంజనేయ స్వామి తీర్థ మహోత్సవం



**దేవరాపల్లి, మే 10, మేజర్ న్యూస్:** మండలంలోని ఎన్. గజపతి నగరం శివారు వడ్రపాలెం గ్రామంలో శనివారం శ్రీ అభయాంజనేయ స్వామి తీర్థ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం 5 గంటల నుంచి స్వామివారికి ధూప దీప నైవేద్యాలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఉత్సవంలో భాగంగా గ్రామంలో ఉదయం 10 గంటలకు మహిళలకు ముగ్గులు పోటీలు, మధ్యాహ్నం భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిం ాచారు. అనంతరం మధ్యా హ్నం రెండు గంటల నుంచి జిల్లాస్థాయి ఎడ్ల పరుగు పందాలు, బైక్ స్లో పోటీలు నిర్వహించారు. అలాగే పిడతల పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు ఉత్సవ కమిటీ నిర్వాహకులు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సాయంత్రం కోలాటం, రాత్రి పైడిమాంబ బుర్రకథతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.

## డి.ఎస్.సి పరీక్ష కోసం ఉచిత ఆన్లైన్ కోచింగ్

**అనకాపల్లి ప్రతినిధి, మే 10 మేజర్‌న్యూస్:** జిల్లాలో అర్హతగల బి.సి మరియు ఎస్.సి, ఎస్.టి, ఇ.బి.సి విద్యార్థులకు మెగా డి.ఎస్.సి పరీక్ష కోసం ఉచిత ఆన్లైన్ కోచింగ్ అతి త్వరలో అందించబడుతుందని వెనుకబడిన తరగతుల సంక్షేమం, సాధికారత అధికారిణి కె.రాజేశ్వరి ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. సంచాలకులు, వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ, ఆంధ్రప్రదేశ్ ఆదేశముల మేరకు అనకాపల్లి జిల్లాలో అర్హతగల బి.సి మరియు ఎస్.సి, ఎస్.టి, ఇ.బి.సి విద్యార్థులకు మెగా డి.ఎస్.సి పరీక్ష కోసం ఉచిత ఆన్లైన్ కోచింగ్ అతి త్వరలో అందించబడుతుందని తెలిపారు. దీనికి గాను రాబోయే మెగా డి.ఎస్.సి పరీక్ష కోసం ఉచిత ఆన్లైన్ కోచింగ్ తీసుకోవడానికి ఆసక్తిగల మరియు అర్హులైన బి.సి, మరియు ఎస్.సి, ఎస్.టి, ఈబీసీ అభ్యర్థుల నుండి దరఖాస్తులను కోరుచున్నట్లు తెలిపారు. టెట్ అర్హత సాధించిన బిసి మరియు ఎస్.సి, ఎస్.టి, ఈబీసీ వర్గాలకు చెందిన అర్హత మరియు ఆసక్తి గల అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని, అభ్యర్థులు తమ సొంత జిల్లాల్లోనే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. కుల ధృవీకరణ పత్రం, నేటివిటీ సర్టిఫికేట్, ఆదాయ ధృవీకరణ పత్రం, మరియు టెట్ పరీక్షలో అర్హత సాధించినందుకు రుజువు వంటి అవసరమైన ఎన్క్లోజర్లను జతపరచాలని, జతపరచిన దరఖాస్తును సంబంధిత వెనుకబడిన తరగతుల సంక్షేమం, సాధికారత అధికారి కార్యాలయము, అనకాపల్లికి సమర్పించాలన్నారు. దరఖాస్తులు సమర్పించడానికి చివరి తేదీ, దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల వివరాలను అందించే ఏజెన్సీకి సమర్పించాల్సిన తేదీ, ఆన్లైన్ కోచింగ్, ఆన్లైన్ కోచింగ్ ప్రారంభించు తేదీ, కోచింగ్ వ్యవధి మొదలైన వాటికి సంబంధించిన వివరాలు త్వరలో తెలియజేయ బడతాయని, కావున, అర్హత/ఆసక్తి కలిగిన బిసి మరియు ఎస్.సి, ఎస్.టి, ఈబీసీ వర్గాలకు చెందినవారు దరఖాస్తు చేసుకోవలసిందిగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమం, సాధికారత అధికారి కె.రాజేశ్వరి ప్రకటన ద్వారా కోరియున్నారు.కావున ఈ అవకాశాన్ని సద్వినియోగించు కోవలసిందిగా కోరుతూ ఇతర వివరములకై 9885845743, 9494978777 నందు సంప్రదించవలసినదిగా కోరారు.

## ఆరిలోవలో అతిగా మద్యం సేవించి వ్యక్తి మృతి

**ఆరిలోవ, మే 10, మేజర్‌న్యూస్:** మద్యం, మత్తు పదార్థాలకు బానిసైనా ఓ వ్యక్తి ఆరిలోవ బాలాజీ నగర్ లో మృతి చెందిన ఘటన చోటు చేసుకున్నది. ఈ ఘటనకు సంబంధించి ఆరిలోవ సీఐ మల్లేశ్వరరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆరిలోవ బాలాజీ నగర్ కి చెందిన దొడ్డి శేఖర్ 40 సంవత్సరాలు వ్యక్తి అనకాపల్లిలో మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు తో నివాసం ఉంటున్నాడు. అతిగా మద్యం మత్తు పదార్థాలకు బానిస అయ్యాడుశుక్రవారం తన తల్లి ఇంటికి బాలాజీ నగర్ వద్దకు వచ్చాడు అప్పటికీ అతిగా మద్యం సేవించి ఉన్నాడు మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత మూడు గంటలకు నిద్ర పోయి వాంతులు చేసుకొని నిద్రపోయాడు ఐదు గంటల అవుతున్న నిద్ర లేకపోయేసరికి తల్లి లేపింది చలనం లేకపోవడంతో ఆస్పత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. తల్లి రామలక్ష్మి ఆర్లో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. మృతదేహాన్ని శుభపంచినామా నిమిత్తం తరలించి వివరాల నమోదు చేసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



**కోటబొమ్మాళి, మే 10, మేజర్‌న్యూస్:** సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సిఎఫ్ఎల్ కోఆర్డినేటర్ మామిడి అప్పలనాయుడు, బొడ్డేపల్లి అశోక్‌లు అన్నారు. శనివారం మండలంలోని హరిశ్చంద్రపురం పంచాయతీ చిన్న హరిశ్చంద్రపురం గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో యూనియన్ బ్యాంక్ సౌజన్యంతో ఎస్ఎస్‌టి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పొదుపు ప్రాముఖ్యతను తెలుసుకొని పొదుపు చేయాలన్నారు. బ్యాంకుల నుండి ఫోన్ చేస్తున్నామని ఎవరైనా ఫోన్ చేస్తే ఏటిఎం నెంబర్, బ్యాంక్ వివరాలను అడిగితే వారికి వివరాలు చెప్పవద్దని సూచించారు. అలాగే డిజిటల్ పేమెంట్స్ వ్యవస్థ కోసం వివరించారు. నగదు రహిత లావాదేవీలను కొనసాగించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఎవరైనా సైబర్ మోసాలకు గురైనప్పుడు 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక క్షేత్ర సహాయకుడు బగాది తేజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నైరుతి రుతుపవనాలు ఈ సారి మే 27న కేరళను తాకే అవకాశం

**విశాఖపట్నం, మే 10, మేజర్‌న్యూస్:** నైరుతి రుతుపవనాలు ఈ సారి మే 27న కేరళను తాకే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ఇవాళ తెలిపింది. సాధారణంగా ప్రతి ఏడాది జూన్ 1 లేదా ఆ తర్వాత రుతుపవనాలు కేరళలోకి ప్రవేశిస్తాయి. దీంతో వర్షాకాలం ప్రారంభమైందని భావిస్తాం. నైరుతి రుతుపవనాలు ప్రవేశించాక జులై 8 నాటికి భారత్ వ్యాప్తంగా విస్తరిస్తాయి. అయితే, 2009లో నైరుతి రుతుపవనాలు మే 23నే ప్రవేశించాయి. ఆ తర్వాత చాలా మళ్లీ ఇప్పుడు అంచనాల కంటే చాలా ముందుగానే నైరుతి రుతుపవనాలు ప్రవేశిస్తున్నాయి. అనంతరం సెప్టెంబరు 17న రుతుపవనాల ఉపసంహరణ ప్రారంభమవుతుంది. ఆ తదుపరి నెల 15 నాటికి ఇది ముగుస్తుంది. కాగా, ఈ సారి వర్షపాతం సాధారణం కంటే అధికంగా నమోదు అవుతుందని ఐఎండీ ఏప్రిల్ నెలలోనే తెలిపింది. సాధారణం కంటే తక్కువగా వర్షపాతం కురిసే ఎల్‌నినో పరిస్థితుల లేవని చెప్పింది. భారత్‌లో 52 శాతం నికర సాగు భూమికి వానలే ఆధారం. భారత్‌లోని వ్యవసాయ ఉత్పత్తిలో దీని నుంచి 40 శాతం దిగుబడి వస్తుంది. ఇండియాలో ఆహార భద్రతతో పాటు ఆర్థిక స్థిరత్వానికి నైరుతి రుతు పవనాలది ప్రధాన పాత్ర. "నాలుగు నెలల రుతుపవన కాలంలో (జూన్ నుంచి సెప్టెంబర్ వరకు) భారతదేశంలో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. దీర్ఘకాలిక సగటు 87 సెం.మీ.లో 105 శాతం వర్షపాతం నమోదవుతుందని అంచనా వేశాము" అని అధికారులు అప్పట్లో ప్రకటించారు. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు సాధారణంగా భారతదేశంలో దాదాపు 87 సెం.మీ. వర్షం పడుతుంది. దీనిని దీర్ఘకాలిక సగటు అంటారు. ఈ సంవత్సరం, మాత్రం మొత్తం వర్షపాతం 87 సెం.మీ.లో 105 శాతం ఉంటుందని అంచనా వేశారు. అంటే 91.35 సెం.మీ. వర్షపాతం పడుతుందని అంచనా వేసినట్లు లెక్క.

## జాతీయ రక్షణ నిధికి ఒక నెల జీతం విరాళం

**– స్పీకర్ అయ్యన్నపాత్రుడు**



**విశాఖపట్నం, మే 10, మేజర్‌న్యూస్:** జాతీయ రక్షణ నిధికి ఆంధ్రప్రదేశ్ శాసనసభ గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తన ఒక నెల వేతనాన్ని విరాళంగా అందజేశారు. ఆన్‌లైన్ పేమెంట్ ద్వారా ఈ విరాళాన్ని ఆయన జమ చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ – మన దేశ సాయుధ దళాలు ఉగ్రవాదాన్ని నిర్మూలించేందుకు చేస్తున్న ధైర్యసాహసాలు ప్రతి భారతీయునిలో గర్వాన్ని కలిగించే అంశం. దేశ రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడుతున్న వీర జవాన్లకు నా వంతుగా సంఘీభావంగా నా నెలవేతనాన్ని జాతీయ రక్షణ నిధికి విరాళంగా ఇచ్చాను. అని తెలిపారు. ఉగ్రవాద నిర్మూలనలో సాయుధ దళాలు ప్రదర్శిస్తున్న ధైర్యసాహసాలు దేశ ప్రజలందరికీ గర్వకారణంగా నిలుస్తున్నాయి అని అన్నారు.

## సైనికుల సంక్షేమార్థము మహా శాంతి రుద్ర యాగం



**జలుమూరు, మే 10, మేజర్‌న్యూస్:** శ్రీముఖలింగం గ్రామంలోని శ్రీ ముఖలింగేశ్వర ఆలయంలో మహాశాంతి రుద్ర యాగం నిర్వహించిన శ్రీముఖ లింగము చేయూత సభ్యులు. భారత జవాన్లు పాకిస్తాన్ దేశం మీద చేస్తున్న సైనిక పోరాటానికి మద్దతుగా ఈ శాంతి యాగాన్ని నిర్వహించారు. పాకిస్తాన్ తో పోరాడి మనదేశ గౌరవాన్ని కీర్తి ప్రతిష్టలను పెంచే విధంగా రాత్రనగా పగలనగా మన దేశం కోసం సరిహద్దుల్లో పోరాడుతున్న జవా న్లకు శ్రీ ముఖలింగేశ్వర స్వామి ఆశీస్సులు అందివ్వాలని శ్రీముఖ లింగేశ్వర ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో చేయూత సభ్యులు, గ్రామ ప్రజలు భక్తులు అందరూ పాల్గొని ఈ మహాశాంతి రుద్రయాగం ఘనంగా నిర్వహించారు.

## హైకోర్టు జడ్జిని మర్యాదపూర్వకంగా కలిసిన బార్ అసోసియేషన్



**శ్రీకాకుళం, మే 10, మేజర్‌న్యూస్:** హైకోర్టు జడ్జి జస్టిస్ సత్తి సుబ్బారెడ్డి జిల్లా కోర్టు ప్రాంగణంలో లో జరుగుతున్న వర్క్ షాప్ నిమిత్తం జిల్లా కు రాగా, అతిథి గృహం లో వారిని శ్రీకాకుళం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు తంగి శివప్రసాద్ రావు మరియు ప్రధాన కార్యదర్శి పిట్టా దామోదరరావు అధ్వర్యంలో జిల్లా బార్ అసోసియేషన్ న్యాయవాదులు మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది, శ్రీకాకుళం జిల్లా కోర్టు ప్రాంగణంలో ఉన్న ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు, ఎక్సైజ్ కోర్టు, మొబైల్ కోర్టు లకు తక్షణమే మెజిస్ట్రేట్ లను నియామకం చేయాలని, మౌళిక సదుపాయాల కల్పనకు సహకరించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది, తక్షణమే స్పందించి, ఈ సమస్య నా దృష్టిలో ఉంది, తోందరలోనే కొద్ది రోజులు లోగా నియామకం చెస్తాం అని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఇప్పిలి సీతరాజు, కార్యవర్గ సభ్యులు భవానీ ప్రసాద్, వనజాక్షి , వరప్రసాద్, రమణ మూర్తి, స్టేట్ బార్ మెంబర్ గేదేల వాసుదేవరావు, సీనియర్ న్యాయవాదులు పి వి రమణ ధయాల్, పి వి రమణ రావు, ఎన్ని సూర్య రావు, గణపతి పట్నాయక్, క్రాంతి, కిలారి ఈశ్వరరావు, తిరుపతిరావు, చలమ్, శెషగిరిరావు, అపిష్ నాయుడు, అన్నం నాయుడు,శంకర్ నారాయణ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## అమరవీరుడు మురళీ నాయక్‌కు నివాళులు



**మెలియాపుట్టి, మే 10, మేజర్‌న్యూస్:** ఆపరేషన్ సింధూర్ తర్వాత భారతదేశం మరియు పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో శత్రు దేశాల మధ్య జమ్మూ కాశ్మీర్ సరిహద్దులలో పాకిస్థాన్ దళాలు ప్రారంభించిన కాల్పుల్లో మురళీ నాయక్ అనే తెలుగు జవాన్ అమరుడయ్యాడు. సత్యసాయి జిల్లాకు చెందిన మురళీ నాయక్ గత రాత్రి జమ్ము కాశ్మీర్ వద్ద ఎదురు కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయారు. మురళీ నాయక్ కుటుంబానికి అండగా నిలుస్తూ, మురళీ నాయక్ కు ఘన నివాళు లర్పిస్తూ కోసమాల యూత్ ఆధ్వర్యంలో శనివారం గ్రామంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. భారత్ మాతాకీ జై , వీరుడా నీకు వందనం అంటూ నినాదాలు చేస్తూ యుద్ధభూమిలో అమరుడైన మురళి నాయక్ కు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని ప్రత్యేక పూజలు చేసిన బిజెపి నేతలు



**టెక్కలి, మే 10, మేజర్‌న్యూస్:** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో పాకిస్తాన్ ఉగ్ర మొక్కలను వారి వంకర బుద్ధిని తిప్పికొట్టే విధంగా భారతదేశ మహిళా శక్తి ధీరత్వాన్ని ప్రపంచ దేశాలకు సాటి చెప్పే విధంగా ఆపరేషన్ సింధూర్ అర్ధరాత్రి చేపట్టి ఉగ్రవాదుల స్థావరాలను పేల్చే సంఘటనలు పాకిస్తాన్ గుండెల్లో రైలు పుట్టే విధంగా ఉంటూ.. ప్రతి భారతీయుడు గర్వించే విధంగా ముందుకు వెళుతున్న ఆపరేషన్ సింధూర్ మరింత విజయాన్ని చేకూర్చి భారతదేశంలో ఉండే ఏ పౌరుడికి ఎటువంటి హాని కలగకుండా శత్రు దేశంను వెంటాడి వేటాడుతున్న భారత జవానులకి మనోధైర్యాన్ని ప్రసాదించి నరేంద్ర మోడీ తీసుకున్న నిర్ణయానికి యావత్ భారత దేశ ప్రజలందరూ మద్దతుగా ఉంటామని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పూజ కార్యక్రమంలో భాగంగా టెక్కలి మండల అధ్యక్షులు జర్జాన రాంజీ ఆధ్వర్యంలో టెక్కలి వైభవ వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి యువ మోర్చా శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు బూరె నరేంద్ర చక్రవర్తి, టెక్కలి నియోజకవర్గం కో కన్వీనర్ నడిపూరి లక్ష్మీనారాయణ, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాజకుమార్, మండల నాయకులు శ్రీమతి నాగరత్నం, రమేసు, నాగేంద్ర, రామ్మోహన్, ప్రకాష్ రావు, రమణ తదితరులు ప్రజలు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెలో అసంఘటిత కార్మికుల పాల్గొనాలి

**– సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సత్యవతి**




**రావికమతం, మే 10, మేజర్‌న్యూస్:** వివిధ డిమాండ్ల సాధనకు ఈనెల 20న అసంఘటిత కార్మికులు అందరూ సమ్మెలో పాల్గొనాలని సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి. సత్యవతి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శనివారం అసంఘటిత రంగ కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యవతి మాట్లాడుతూ వివిధ రంగాలలో పనిచేస్తున్న అసంఘటిత కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించాలని, ముఠా కార్మికులకు కనీస వేతన చట్టం తేవాలని, తదితర డిమాండ్లతో గత కొంతకాలంగా వివిధ రకాలుగా నిరసనలు తెలియజేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోలేదని ఆమె ఆగ్రహం చేశారు. దీనికి నిరసనగా దేశవ్యాప్తంగా మే 20 న అసంఘటిత రంగ కార్మికులు సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ దృష్ట్యా మండలంలో అన్ని రంగాల కార్మికులు సమ్మెలో పాల్గొనాలని ఆమె కోరారు.

## శ్రీ మోదకొండ అమ్మవారి జాతరకు సర్వం సిద్ధం

**– జెసి డాక్టర్ అభిషేక్ గౌడ**



**పాడేరు, మే 10, మేజర్‌న్యూస్:** ఈనెల 11 12 13 తేదీలలో ఆదివారం నుండి మంగళవారం వరకు జరగనున్న శ్రీ మాదకొండ అమ్మవారి జాతరకు సర్వం సిద్ధంగా ఉందని సమయత కలెక్టర్ మరియు ఐటిడిఏ ఇన్చార్జ్ ప్రాజెక్ట్ అధికారి డా. అభిషేక్ గౌడ తెలిపారు. శనివారం సాయంత్రం జెసి సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్ తో కలిసి శతకం పట్టనుండి అమ్మవారి గుడి వరకు, అమ్మవారి గుడి నుండి ఎగ్జిబిషన్ గ్రౌండ్ వరకు పర్యటించి పర్యటించి పనుల ప్రగతిని పరిశీలించారు. అదేవిధంగా ట్రాఫిక్ రద్దీని పరిశీలించి ట్రాఫిక్ డైవర్షన్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.